RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in




EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:106 FRIDAY ,SEPTEMBER 25,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :106 శుక్రవారం, సెప్టెంబర్ 25, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## డీలిమిటేషన్ పై కేంద్రం వ్యూహమేంటి..?

### పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై తీవ్రమవుతున్న రాజకీయ చర్చ.!

● కేంద్రం ఎలాంటి ఫార్ములా తీసుకువస్తోంది? ● ఉత్తరాది వర్సెస్ దక్షిణాది: ప్రధాన సవాలు ● రాజకీయ పార్టీల వ్యూహాలు డిమాండ్లు ● మహిళా రిజర్వేషన్లు -- స్థానాల పెంపుతో ముడిపడిన అంశాలు

# తెలంగాణలో మరో కొత్త పథకం





## ఒక్కొక్కరికి నేరుగా రూ.1 లక్ష సాయం..

### అకౌంట్లో పడేది అప్పుడే..

**తెలంగాణ పత్రిక :** నిరుద్యోగ యువతకు రేవంత్ ప్రభుత్వం తీపికబురు అందించింది. కొత్తగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమైంది. నవంబర్‌లో ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ స్కీమ్ ద్వారా ఆ నెలలోనే యువతకు నిధులు బదిలీ చేయనున్నారు. ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించారు. తెలంగాణలోని నిరుద్యోగులకు రేవంత్ సర్కార్ తీపికబురు అందించింది. స్వయం ఉపాధి పొందాలనుకునే యువతకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించనుంది. ఇందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. గతంలోనే ఈ పథకానికి అర్హులైన యువతీయువకుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వారిలో అర్హులను కూడా ఎంపిక చేసి తుది జాబితా రూపొందించారు. అయితే ఇప్పుడు వారికి రూ.లక్ష ఆర్థిక సాయం విడుదల చేసేందుకు రేవంత్ ప్రభుత్వం ముహూర్తం ఫిక్స్ చేసింది. నవంబర్ 19వ తేదీ నుంచి ఈ పథకాన్ని అమలు చేయనుండగా.. ఆ రోజు నుంచి అర్హులకు రూ.లక్ష సాయం పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. మిగతా2లో



## హైదరాబాదులో ఘనంగా షర్మిల కుమార్తె నిశ్చితార్థం.. హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

### అంజలి వెడ్స్ రఘు

హైదరాబాద్ శివారులోని కొత్వాల్‌గూడలో నిశ్చితార్థం

సతీసమేతంగా హాజరైన రేవంత్ రెడ్డి

కాబోయే వధూవరులకు ఆశీస్సులు

**తెలంగాణ పత్రిక :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇంట పెళ్లి సందడి మొదలైంది. ఆమె కుమార్తె అంజలి రెడ్డి, సోమల రఘురామ్ రెడ్డిల నిశ్చితార్థ వేడుక గురువారం హైదరాబాద్ శివారులోని కొత్వాల్‌గూడలో ఘనంగా జరిగింది. 2లో

## రూ. లక్షల విలువైన భూముల్లో ఇందిరమ్మ టవర్స్



### పేదలకు రూ. 33 లక్షల ప్రయోజనం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** హైదరాబాద్ నగరంలో అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో పేద ప్రజలకు సొంతగూడు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. రాజధానిలో స్థలాలు లభించక ఇబ్బంది పడుతున్న పేదల కోసం ప్రైమ్ లొకేషన్లలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ టవర్లను నిర్మించనున్న భూముల ధరలు బహిరంగ మార్కెట్లో గజానికి సగటున రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 2లో

## మరోసారి భీమ్‌రెడ్డి ఆస్తులపై ఏసీబీ సోదాలు రూ.1.40 కోట్ల నగదు గుర్తింపు



**తెలంగాణ పత్రిక హైదరాబాద్ :** మాజీ డీఎస్పీ భీమ్‌రెడ్డి బినామీ ఇళ్లలో ఏసీబీ సోదాలు చేస్తోంది. కోమటి వెంకటేశ్ ఇంట్లో రూ.1.40 కోట్ల నగదు అధికారులు గుర్తించారు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. మాజీ డీఎస్పీ భీమ్‌రెడ్డి బినామీ ఇళ్లలో ఏసీబీ మరోసారి సోదాలు చేపట్టింది. పుప్పాలగూడతో సహా మొత్తం 8 చోట్ల సోదాలు కొనసాగుతున్నాయి. పుప్పాలగూడలో భీమ్‌రెడ్డి బినామీ కోమటి వెంకటేశ్ ఇంట్లో ఏసీబీ సోదాలు మిగతా2లో

## 22ఏ భూములపై కీలక నిర్ణయం

● 22ఏ జాబితాలోని ఆస్తుల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం ● జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతి ఉన్న ప్లాట్లు, భవనాలకు వర్తింపు ● తక్షణమే అమల్లోకి వచ్చిన ప్రభుత్వ తాజా ఆదేశాలు ● వేలాది మంది ఆస్తి యజమానులకు దక్కనున్న భారీ ఊరట ● అక్రమాలపై విచారణకు శ్రీదేవసేన నేతృత్వంలో ప్రత్యేక కమిటీ 2



## తెలంగాణలో భూ అక్రమాలు, ఉల్లంఘనలపై కమిటీ జీవో జారీ చేసిన సీఎస్ జాజు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రాష్ట్రంలో భూములకు సంబంధించిన అక్రమాలు, ఉల్లంఘనలపై సమగ్ర విచారణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఐఏఎస్ అధికారులతో ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు సీఎస్ సంజయ్ జాజు జీవో జారీ చేశారుతెలంగాణలో భూములకు సంబంధించిన అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో భూములకు సంబంధించిన అంశాలపై సమగ్ర విచారణ కోసం ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ చైర్‌పర్సన్‌గా టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన, కన్వీనర్‌గా స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మిగతా2లో



## ఎమ్మెల్యేగా దానం అనర్హుడే’ పిటిషన్ డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. ఆయనపై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు దానం నాగేందర్ తెలిపారు. నాగేందర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దానం వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. ఆయన ఎమ్మెల్యేగా అనర్హుడని ప్రకటించిన హైకోర్టు తీర్పును సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీ తరఫున పోటీ చేయడాన్ని తప్పుపట్టిన మిగతా2లో



# తెలంగాణలో మరో కొత్త పథకం..

నవంబర్ 19వ తేదీ నుంచి ఈ పథకాన్ని అమలు చేయనుండగా.. ఆ రోజు నుంచి అర్హులకు రూ.లక్ష సాయం పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు ఏర్పాట్లు ఇప్పటినుంచే చేయాలని ఆదేశించారు. వారందరికీ రూ.లక్ష సాయం.. నిరుద్యోగ యువత సొంతగా ఉపాధి పొందేందుకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది. అర్హులైనవారి నుంచి దరఖాస్తులు స్వీకరించనుంది. అర్హతలు, దరఖాస్తులు, ఎంపిక కు సంబంధించి త్వరలోనే మరిన్ని వివరాలు వెల్లడించనుంది. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం ద్వారా యువత తమకు నచ్చిన రంగాల్లో ఉపాధి అవకాశాలను సృష్టించుకోవచ్చు. ప్రజాభావన్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులతో భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాజీవ్ యువ వికాసం పథకంపై చర్చించారు. అనంతరం యువతకు నగదు త్వరగా పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇక ఈ సమావేశంలో యువతకు ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాలు అమలు, గురుకులాల నిర్వహణపై కూడా చర్చించారు. విద్యారంగం అభివృద్ధికి నిధులు కొరత రాకుండా చూసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు.

**రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులు ఎవరు?**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల్లోని నిరుద్యోగ యువత ఈ పథకానికి అర్హులు. ఇప్పటికే ఈ పథకం కసం బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. మార్చి 17 నుంచి ఏప్రిల్ 14 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. వారిలో అర్హులను ఎంపిక చేశారు. అర్హులకు నవంబర్ నుంచి సాయం అందించనున్నారు. సాయాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ పథకాన్ని యువత కోసం కొత్తగా తీసుకొచ్చింది.

# డీలిమిటేషన్ పై కేంద్రం వ్యూహామేంటి..?

దేశ రాజకీయ భవిష్యత్తును సరికొత్తగా మార్చబోయే పార్లమెంట్ స్థానాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో చర్చ సాగు తోంది. రాబోయే రోజుల్లో పార్లమెంటు నియోజక వర్గాల సంఖ్యను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలా ంటి వ్యూహాన్ని రచిస్తోంది, ఈ క్రమంలో ఎటువంటి ఫార్ములాను అమలు చేయబోతోందనే విషయాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. దేశంలో జనాభా ఆధారంగా నియోజకవర్గాల సరిహద్దులను సవరించడం మరియు స్థానాల సంఖ్యను సరిచేయడం కోసం రాజ్యాంగ బద్ధంగా డీలిమిటేషన్ ప్రక్రియను చేపట్టాల్సి ఉంది.

**కేంద్రం ఎలాంటి ఫార్ములా తీసుకువస్తోంది?**

డీలిమిటేషన్ ప్రక్రియ కోసం కేంద్ర ప్రభుత్వం శాస్త్రీయమైన, సమగ్రమైన నిబంధనలను ప్రాతిప దికగా తీసుకోనున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. చివరిసారిగా నిర్వహించిన జనాభా లెక్కల వివరాల ఆధారంగా దేశవ్యాప్తంగా లోక్‌సభ స్థానాల సంఖ్యను గణనీయంగా పెంచే దిశగా ప్రతిపాదనలు సిద్ధమవు తున్నట్లు తెలుస్తోంది. కొత్తగా నిర్మించిన పార్లమెంట్ భవనంలో భవిష్యత్తులో పెరిగే ఎంపీల సంఖ్యకు అనుగుణంగా సీట్ల సామర్థ్యాన్ని పెంచడం కూడా ఈ వ్యూహంలో భాగమేననే ప్రచారం సాగుతోంది. అయితే, కేవలం జనాభాను మాత్రమే ప్రాతిపదికగా తీసుకుంటారా లేదా ఆర్థిక, సామాజిక అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారా అనే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

**ఉత్తరాది వర్సెస్ దక్షిణాది: ప్రధాన సవాలు**

డీలిమిటేషన్ ప్రక్రియలో అత్యంత వివాదాస్పదమైన అంశం ఉత్తరాది మరియు దక్షిణాది రాష్ట్రాల మధ్య జనాభా నిష్పత్తి వ్యత్యాసాలు.ఉత్తరా ది రాష్ట్రాలు: ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో గత కొన్ని దశాబ్దాలుగా జనాభా వృద్ధి రేటు ఎక్కువగా ఉండటంతో, కేవలం జనాభా లెక్కల ప్రకా రమే డీలిమిటేషన్ చేపడితే ఆ రాష్ట్రాలకు లోక్‌సభ స్థానాలు గణనీయంగా పెరుగుతాయి.దక్షిణాది రాష్ట్రా లు: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి జనాభాను నియంత్రించాయి. అయితే, కేవలం జనాభా ప్రాతి పదికన సీట్లను పెంచితే, దక్షిణాది రాష్ట్రాల ప్రాతి నిధ్యం పార్లమెంటులో తగ్గే ప్రమాదం ఉందనే ఆందో ళన ఈ ప్రాంత రాజకీయ పార్టీల్లో వ్యక్తమవుతోంది.

**రాజకీయ పార్టీల వ్యూహాలు డిమాండ్లు**

డీలిమిటేషన్ వల్ల ఏ ప్రాంతానికీ అన్యాయం జరగకూడదని దక్షిణాది రాష్ట్రాల నాయకులు స్పష్టం చేస్తున్నారు. జనాభాను నియంత్రించి అభివృద్ధి పథం లో దూసుకుపోతున్న రాష్ట్రాలకు డీలిమిటేషన్ శిక్షగా మారకూడదని తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు. దీనికి సమాధానంగా కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల సమాన ప్రాతినిధ్యం మరియు సమతుల్యతను దెబ్బతీ యకుండా ఒక ప్రత్యేకమైన 'మిశ్రమ ఫార్ములా'ను రూపకల్పన చేసే ఆలోచనలో ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

**మహిళా రిజర్వేషన్లు -- స్థానాల పెంపుతో ముడిపడిన అంశాలు**

పార్లమెంట్ స్థానాల పెంపుతో పాటు చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు కూడా ఈ డీలిమిటేషన్ ప్రక్రియతోనే ముడిపడి ఉంది. నియోజకవర్గాల సరిహద్దులు స్పష్టమైన తర్వాతే మహిళా స్థానాల కేటాయింపు సులువవుతుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి చట్టపరమైన, రాజ్యాంగపరమైన నిరోధకాలు రాకుండా పూర్తి చేసేందుకు కేంద్రం అడుగులు వేస్తోంది.

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లపై ప్రభావం**

తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రస్తుతం ఉన్న లోక్‌సభ మరియు శాసనసభ స్థానాల సంఖ్య డీలిమిటేషన్ తర్వాత గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ఉమ్మడి రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ప్రకారం అసెంబ్లీ సీట్ల పెంపు అంశం కూడా దీనితో ముడిపడి ఉండటంతో, భవిష్యత్తులో స్థానిక రాజకీయం తీవ్ర మార్పులకు గురయ్యే అవకా శాలు కనిపిస్తున్నాయి.

**చట్టపరమైన చిక్కుల నివారణ**

ఏ రకమైన న్యాయపరమైన అభ్యంతరాలు తలెత్త కుండా సమగ్రమైన డేటాతోనే కేంద్ర ప్రభుత్వం ముం దుకు వెళు న్నట్లు సమాచారం. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో డీలిమిటేషన్ ప్రక్రియ యొక్క టైమ్‌లైన్ మరియు మార్గదర్శకాలపై స్పష్టమైన ప్రకటన వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు నిశితంగా పరిశీలిస్తున్నాయి.

# రూ. లక్షల విలువైన భూముల్లో ఇందిరమ్మ టవర్స్

హైదరాబాద్ నగరంలో అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో పేద ప్రజలకు సొంతగూడు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. రాజధానిలో స్థలాలు లభించక ఇబ్బంది పడుతున్న పేదల కోసం ప్రైమ్ లొకేషన్లలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ టవర్లను నిర్మించనున్న భూముల ధర లు బహిరంగ మార్కెట్లో గజానికి సగటున రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు పలుకుతు న్నాయి. శేరిలింగంపల్లి రాయదుర్గం చిత్రపురి కాలనీ లో గజం ధర సుమారు రూ.2 లక్షలు ఉండగా, కూకట్‌పల్లి నెక్సస్ మాల్ సమీపంలో రూ.2.14 లక్షలు ఉంది. ఖైరతాబాద్ హకీంపేట దర్గా, జూబ్లీహి ల్స్, నాంపల్లి నిలోఫర్ ప్రాంతాల్లో, సనత్‌నగర్ పాటిగ డ్డలో గజం ధర రూ.లక్ష పైచిలుకు పలుకుతోంది. ప్రతి ఫ్లాట్‌ను 528 చదర పు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తుండగా, ఒక్కో లబ్ధిదారుడికి 17 నుంచి 20 గజాల అన్‌డివైడెడ్ షేర్ భూమి రానుంది. సగటున 18 గజాల భూమి విలువ రూ.18 లక్షలు కాగా, ఫ్లాట్ నిర్మాణ వ్యయం రూ.15 లక్షలు అవుతోంది.తొలి దశలో 16 నియోజక వర్గాల పరిధిలో 7,680 ఫ్లాట్లను నిర్మించనుండగా, మొత్తం ప్రాజెక్టు విలువ రూ.2,534 కోట్లుగా అధికా రులు అంచనా వేశారు. కేపీహెచ్‌బీ, శేరిలింగంపల్లిలో ఇప్పటికే పనులకు శంకుస్థాపన జరగగా, మిగతా 14 నియోజకవర్గాల్లో ఈ వారంలోనే పనులు ప్రారం భించేందుకు హౌసింగ్ బోర్డు ఏర్పాట్లు చేస్తోంది. ఇదిలా ఉండగా కూకట్‌పల్లి, ఖైరతాబాద్, ఇబ్రహీం పట్నం వంటి నియోజకవర్గాల్లో నిర్వహించి న లాటరీ లో స్థానికులకు కాకుండా ఇతర ప్రాంతా ల వారికి ఎక్కువ ఫ్లాట్లు కేటాయించారనే ఆరోప ణలు వచ్చాయి. స్థాని క ప్రజాప్రతినిధులు దీనిపై అసంతృప్తి వ్యక్తం చేయడ ంతో, నిర్ధారించిన స్థానిక దరఖాస్తుదారులతోనే మళ్లీ కొత్తగా లాటరీ నిర్వహిం చాలని అధికారులు భావిస్తున్నారు. అలాగే ఇళ్లకు ఎంపిక కాని దరఖాస్తుదారులకు వారు చెల్లించిన రూ.10,000 డిపాజిట్ మొత్తాన్ని తిరిగి ఇచ్చే ప్రక్రియను కూడా వేగవంతం చేస్తున్నారు.

## హైదరాబాదులో ఘనంగా షర్మిల కుమార్తె నిశ్చితార్థం.. హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇంట పెళ్లి సందడి మొదలైంది. ఆమె కుమార్తె అంజలి రెడ్డి, సోమల రఘురామ్ రెడ్డిల నిశ్చితార్థ వేడుక గురువారం హైదరాబాద్ శివారులోని కొత్వాల్ గూడలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాబోయే వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఈ నిశ్చితార్థ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహా పలువురు రాజకీయ ప్రముఖులు, కుటుంబ సభ్యులు, ఆత్మీయులు పాల్గొన్నారు.

## 22ఏ భూములపై కీలక నిర్ణయం.. రిజిస్ట్రేషన్లకు తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్

రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో చేరిన భూముల విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వేలాది మంది ఆస్తి యజమానులకు భారీ ఊరట కల్పించింది. 22ఏ జాబితాలో ఉన్నప్పటికీ... జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, డీటీసీపీ వంటి సంస్థల నుంచి అనుమతులు పొందిన లేఅవుట్లు, భవనాలకు రిజిస్ట్రేషన్లు చేసేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేయగా, అవి తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది.

## మరోసారి భీమ్‌రెడ్డి ఆస్తులపై ఏసీబీ సోదాలు రూ.1.40 కోట్ల నగదు గుర్తింపు

మాజీ డీఎస్పీ భీమ్‌రెడ్డి బినామీ ఇళ్లలో ఏసీబీ సోదాలు చేస్తోంది. కోమటి వెంకటేశ్ ఇంట్లో రూ.1.40 కోట్ల నగదు అధికారులు గుర్తించారు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో తనిఖీలు కొనసాగుతున్నాయి.మాజీ డీఎస్పీ భీమ్‌రెడ్డి బినామీ ఇళ్లలో ఏసీబీ మరోసారి సోదాలు చేపట్టింది. పుప్పాలగూడతో సహా మొత్తం 8 చోట్ల సోదాలు కొనసాగుతున్నాయి. పుప్పాలగూడలో భీమ్‌రెడ్డి బినామీ కోమటి వెంకటేశ్ ఇంట్లో ఏసీబీ సోదాలు జరుగుతున్నాయి. కోమటి వెంకటేశ్ ఇంట్లో రూ.1.40 కోట్ల నగదు అధికారులు గుర్తించారు. నగదుపై ఆదాయపు పన్ను శాఖ అధికారులకు ఏసీబీ సమాచారం ఇచ్చింది. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. విల్లా ఎలా కొన్నారు? భీమ్‌రెడ్డికి సంబంధించిన కన్‌స్ట్రక్షన్ డెవలప్‌మెంట్ కంపెనీలో ఏసీబీ సోదాలు నిర్వహించింది. భీమ్‌రెడ్డి ప్రస్తుతం నివసిస్తున్న విల్లా కొనుగోలు పైనా ఏసీబీ ఆరాతీస్తోంది. మద్యం సీసాల వ్యవహారంపై ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించింది. భీమ్‌రెడ్డి రూ.9 కోట్లకు విల్లా కొనుగోలు చేసినట్లు గుర్తించారు. విల్లా కొనుగోలుకు నిధులు ఎక్కడి నుంచి వచ్చాయనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

**రూ.200 కోట్లకు పైగా అక్రమాస్తులు**

బినామీల పేర్లతో ఆస్తులు, నగదు లావాదేవీలపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తోంది. ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారంపై గతంలో భీమ్‌రెడ్డిని ఏసీబీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. భీమ్‌రెడ్డి రూ.200 కోట్లకు పైగా అక్రమాస్తులు కూడబెట్టారని గతంలో అధికారులు గుర్తించారు.

**పలు ప్రాంతాల్లో భారీగా బినామీ ఆస్తులు**

భీమ్‌రెడ్డి విధి నిర్వహణలో ఉండగా అక్రమ మార్గాల్లో దాదాపు రూ.150 కోట్ల విలువైన ఆస్తులను సంపాదించుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఆయనతో పాటు బీనామీల పేర్లుతో 20కి పైగా చర, స్థిరాస్తులు కల్గి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. భీమ్‌రెడ్డి సంపాదించిన ఈ భారీ అస్తులు కేవలం ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా పలు ప్రాంతాల్లో విస్తరించి ఉన్నట్లు తేల్చారు. మణికొండ, గచ్చిబౌలి, తెల్లాపూర్, పటాన్‌చెరు, నాగోలు, మోమిన్‌పేట్, జహీరాబాద్, కర్ణాటకలోని బెంగళూరులోనూ ఖరీదైన ఆస్తులను గుర్తించారు. ఈ ఆస్తుల్లో సింహభాగం నేరుగా ఆయన పేరు మీద కాకుండా బినామీల పేర్లపై కొనుగోలు చేసినట్లు ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. ఏసీబీ దర్యాప్తులో భారీగా బినామీ ఆస్తులు బయటపడటంతో ఈ అంశంపై ఈడీ దృష్టిసారించింది. అవినీతి ద్వారా అక్రమంగా సంపాదించిన మనీలాండరింగ్ ఏ విధంగా మళ్లించారనే కోణంలో ఈడీ అధికారులు లోతుగా ఆరా తీస్తున్నారు.

## తెలంగాణలో భూ అక్రమాలు, ఉల్లంఘనలపై కమిటీ జీవో జారీ చేసిన సీఎస్ జాజు

రాష్ట్రంలో భూములకు సంబంధించిన అక్రమాలు, ఉల్లంఘనలపై సమగ్ర విచారణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఐఏఎస్ అధికారులతో ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు సీఎస్ సంజయ్ జాజు జీవో జారీ చేశారుతెలంగాణలో భూములకు సంబంధించిన అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో భూములకు సంబంధించిన అంశాలపై సమగ్ర విచారణ కోసం ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ చైర్‌పర్సన్‌గా టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన, కన్వీనర్‌గా స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, సభ్యులుగా జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, సంబంధిత జిల్లా కలెక్టర్లు ఉంటారు. ఈ మేరకు సీఎస్ సంజయ్ జాజు జీవో జారీ చేశారు. 22ఖ భూముల అంశంపై ఈ నెల 16న అసెంబ్లీలో జరిగిన చర్చ తర్వాత ఈ కమిటీని ఏర్పాటు చేశారు. అయితే ఈ విచారణ కేవలం 22ఖ భూములకే పరిమితం కాదని స్పష్టం చేసిన ప్రభుత్వం మొత్తం 16 ప్రధాన భూ అంశాలను కమిటీ పరిధిలోకి తీసుకొచ్చింది. ఇవి కాకుండా మరిన్ని అంశాలను కూడా కమిటీకి అప్పగించే అవకాశం ఉన్నట్లు జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆయా భూముల విషయంలో చట్టాలు, నిబంధనలు, ప్రభుత్వ ఉత్తర్వులు ఉల్లంఘించారా? అన్నది ఈ కమిటీ పరిశీలించనుంది. ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే బాధ్యతను నిర్ధారించి, తగిన చర్యలకు సిఫారసు చేయనుంది. ఈ కమిటీ పరిధి 22ఖ భూములకే పరిమితం కాకుండా ప్రభుత్వ భూములు, సీలింగ్ సర్‌ప్లస్ భూములు, అసైన్డ్ భూములు, జాగీర్ భూములు, భూదాన్ భూములు, ఇనామ్ భూములు, అటవీ భూములు, భూసేకరణ, పునరావాసం-పునరావాస ప్యాకేజీలు, చెరువులు, నీటి వనరులు, వాటి పరివాహక ప్రాంతాలు, భూ రికార్డులను కూడా కమిటీ పరిశీలించనుంది. అవసరమైతే ఏ ప్రభుత్వ శాఖ నుంచైనా రికార్డులు, డాక్యుమెంట్లు, డేటా, సమాచారాన్ని ఈ కమిటీ కోరవచ్చు. కలెక్టర్లు, కార్పొరేషన్లు, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలు కమిటీకి పూర్తి సహకారం అందించాల్సి ఉంటుంది.

**మాజీ సీఎం కేసీఆర్? భూములపై విచారణ**

కమిటీ తన నివేదికను వీలైనంత త్వరగా ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుంది. అవసరానికి అనుగుణంగా నిర్దిష్ట అంశాలపై మధ్యంతర నివేదికలు కూడా సమర్పించవచ్చు. ఇక జీవోలో 16 ప్రధాన భూ అంశాలను ప్రత్యేకంగా చేర్చారు. సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం ఎర్రవల్లి, వెంకటాపూర్ ప్రాంతాల్లో మాజీ సీఎం కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులకు సంబంధించిన భూముల అంశాన్ని విచారణ పరిధిలోకి తీసుకొచ్చారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచలో రంగనాయకసాగర్ రిజర్వాయర్ సమీపంలోని మాజీ మంత్రి హరీశ్‌రావు, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులకు సంబంధించిన భూముల అంశాన్ని కూడా చేర్చారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్టలో సర్వే నంబర్ 271లో ఎం.హనుమంతరావు అనే వ్యక్తి అసైన్డ్ భూమి కొనుగోలు చేసిన అంశం, మల్లన్నసాగర్ భూసేకరణలో అక్రమాలపై వచ్చిన ఆరోపణలను కూడా ఈ కమిటీ పరిశీలించనుంది. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడలో సతబిషా ఆగ్రో తదితర కంపెనీలు, వ్యక్తులు కొనుగోలు చేసిన భూములను మాజీ మంత్రి కేటీఆర్? కుటుంబ సభ్యులు, అనుచరులు కొనుగోలు చేసిన అంశాన్ని కూడా జీవోలో ప్రస్తావించారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మద్దూర్‌లో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులకు సంబంధించిన భూములను కూడా ఈ విచారణ పరిధిలోకి తీసుకొచ్చింది. ప్రభుత్వ భూముల కొనుగోళ్లపై తనిఖీలురంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులకు సంబంధించిన భూముల అంశంతో పాటు అదే ప్రాంతంలో తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అసైన్డ్ భూముల కొనుగోలు, అక్రమ ఆక్రమణకు సంబంధించిన ఆరోపణలను కూడా కమిటీ పరిశీలించనుంది. శంషాబాద్ మండలం బహదూర్‌గూడలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఇతరులు ప్రభుత్వ భూమిని అక్రమంగా కొనుగోలు చేసి ఆక్రమించారన్న ఆరోపణలు, గండిపేట మండలం వట్టినాగులపల్లిలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు భూదాన్ భూములను అక్రమంగా కొనుగోలు చేశారన్న ఆరోపణలు కూడా జాబితాలో ఉన్నాయి.



## ఎమ్మెల్యేగా దానం అనర్హుడే' పిటిషన్ డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు

హైకోర్టు తీర్పును సవాల్? చేస్తూ దానం నాగేందర్ వేసిన పిటిషన్?ను సుప్రీంకోర్టు డిస్మిస్? చేసింది. ఆయనపై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు దానం నాగేందర్ తెలిపారు. నాగేందర్?కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దానం వేసిన పిటిషన్?ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. ఆయన ఎమ్మెల్యేగా అనర్హుడని ప్రకటించిన హైకోర్టు తీర్పును సర్వోన్నత న్యాయ స్థానం సమర్థించింది. ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీ తరఫున పోటీ చేయడాన్ని తప్పుపట్టిన సుప్రీంకోర్టు, దానం నాగేందర్ పిటిషన్?ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు ఏమీ లేదని, ఘర్? వాపసీ చట్ట సభలకు వర్తించదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా ఆయారాం, గయారాంలు పెరుగుతున్నారని వ్యాఖ్యానించింది. అటు సుప్రీంకోర్టు తీర్పుపై దానం నాగేందర్ స్పందించారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఒక పార్టీ నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికైన వ్యక్తి మరో పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ చేయకూడదని రాజ్యాంగపరమైన నిషేధమేమీ లేదని సుప్రీంలో దాఖలు చేసిన పిటిషన్‌లో దానం నాగేందర్ పేర్కొన్నారు. దానిని ప్రాతిపదికగా తీసుకొని తెలంగాణ హైకోర్టు తనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించడాన్ని ఆయన తప్పుబట్టారు. గతంలో ఈ విధంగా వేరే పార్టీ నుంచి పోటీ చేశారన్న కారణంతో బిహార్ రాష్ట్రానికి చెందిన మహాచంద్రప్రసాద్ అనే వ్యక్తిని సుప్రీంకోర్టు అనర్హుడిగా ప్రకటించిందన్న ఏకైక కారణాన్ని ప్రాతిపదికగా తీసుకొని శాసన సభాపతి ఆదేశాలను హైకోర్టు కొట్టేయడం పొరపాటు అని పేర్కొన్నారు. ఈ పిటిషన్ పై విచారించిన సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పును సమర్థించింది.

**సుప్రీంకోర్టు తీర్పుపై దానం నాగేందర్ స్పందన**

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నానని దానం నాగేందర్ అన్నారు. సర్వోన్నత న్యాయస్థానం గురువారం తీర్పును వెలువరించిన సందర్భంగా ఆయన స్పందించారు. తనకు ప్రజా క్షేత్రంలో బలం ఉందని తెలిపారు. తాను ప్రతి ఇంటికి సేవ చేశానని వాళ్లను అడిగితే తెలుస్తుందన్నారు. ఉపఎన్నికల్లో పోటీపై సీఎం స్పష్టత ఇస్తారన్నారు. "సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నా. గతంలో మూడు సార్లు గెలిచాను. ఒక ఉపఎన్నికలో 1,600 ఓట్లతో ఓడిపోయాను. ఇప్పుడు పరిస్థితులు చాలా అనుకూలంగా ఉన్నాయి. నాకు ప్రజా క్షేత్రంలో బలం ఉంది కలిసి పని చేస్తాం తప్పకుండా గెలుస్తాం. పోటీపై సీఎం స్పష్టత ఇస్తారు" - దానం నాగేందర్ పార్టీ ఫిరాయింపుల అంశంలో దానం నాగేందర్?పై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్?ఎస్? శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డిలు స్పీకర్?కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. విచారణ చేపట్టిన సభాపతి ఈ పిటిషన్?లను కొట్టివేశారు. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వీరిద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం దానం నాగేందర్?పై అనర్హత వేటు వేస్తూ ఇటీవల తీర్పును వెలువరించింది. బీఆర్‌ఎస్ సభ్యుడిగా ఉంటూ కాంగ్రెస్ అభ్యర్థిగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసినందున రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటిస్తున్నట్లు పేర్కొంది. దానంపై అనర్హత నేపథ్యంలో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా ఉన్నట్లు పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది. ఈ ఉత్తర్వుల ప్రతిని స్పీకర్ కార్యదర్శికి, ఎన్నికల సంఘానికి పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

**అలా చేయడం స్వచ్ఛందంగా సభ్యత్వాన్ని వదులుకున్నట్లే**

బీఆర్‌ఎస్ సభ్యుడిగా ఉంటూ కాంగ్రెస్ తరఫున పోటీ చేసినందున స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్ సభ్యత్వాన్ని వదులుకున్నట్లేనని, కాంగ్రెస్ తరఫున పోటీ చేయడం అన్నది పదో షెడ్యూల్ ప్రకారం బీఆర్?ఎస్? సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవడం అవుతుందా లేదా అన్నదానిపై స్పీకర్ సమాధానమిచ్చారని హైకోర్టు తెలిపింది. శాసనసభ్యుడిగా ఉంటూ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడాన్ని రాజ్యాంగపరంగా నిషేధించలేదని, ఒకవేళ మరో పార్టీ టిక్కెట్?పై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడాన్ని పార్టీ ఫిరాయింపుగా పరిగణించాల్సి వస్తే రాజ్యాంగం దాన్ని స్పష్టంగా పేర్కొని ఉండేదని, అలా నిర్దేశించనపుడు రాజ్యాంగ అనర్హతను నిర్ధారించలేమని స్పీకర్ పేర్కొన్నట్లు హైకోర్టు వివరించింది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం

శుక్రవారం
సెప్టెంబర్ 25 2026
కరీంనగర్


# డిండి ప్రాజెక్టుకు నీళ్లు తెచ్చే బాధ్యత నాది

**-పది రోజుల్లో నీటిని విడుదల చేయించేందుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే బాలు నాయక్**

డిండి సెప్టెంబర్ 24(తెలంగాణ పత్రిక)



ఆయకట్టు కింద ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని రైతులు నమ్మొద్దు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని రైతులకు ఎమ్మెల్యే విజ్ఞప్తి ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో డిండి ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ అన్నారు. డిండి మండల కేంద్రంలోని కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో గురువారం ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. డిండి ప్రాజెక్టు నీటి లభ్యత, ఆయకట్టు పరిస్థితులు, సాగునీటి అవసరాలు, ప్రస్తుత నీటి నిల్వలు, నీటిని అందించే మార్గాలపై అధికారులతో ఎమ్మెల్యే సమగ్రంగా చర్చించారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ప్రధానంగా కరువు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టుగా రాష్ట్ర నీటిపారుదల శాఖ పేర్కొంటోంది.

**కల్వకుర్తి నుంచి డిండి ప్రాజెక్టుకు నీరు తీసుకొచ్చేందుకు సమన్వయం**

ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. "వర్షాలు సరిగా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం నా దృష్టిలో ఉంది. డిండి ప్రాజెక్టులోకి కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకురావడానికి ఆయా ప్రాంతాల ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుంటున్నాను. ఇప్పటికే వారితో మాట్లాడాను. డిండి ప్రాజెక్టుకు నీళ్లు రావడానికి అవసరమైన అన్ని ప్రయత్నాలు చేస్తున్నాను" అని తెలిపారు. "పది రోజుల్లో డిండి ప్రాజెక్టులోకి నీటిని తీసుకురావడానికి కృషి చేస్తా. డిండి ఆయకట్టు కింద ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు నా వంతు కృషి చేస్తాను. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

**రైతులు పుకార్లను నమ్మొద్దు**

సోషల్ మీడియాలో, ప్రతిపక్షాల నుంచి వస్తున్న పుకార్లను రైతులు నమ్మవద్దని బాలు నాయక్ సూచించారు. "డిండి ప్రాజెక్టులోకి నీళ్లు రావడం లేదని, రైతులకు సాగునీరు అందదని కొందరు చేస్తున్న ప్రచారాన్ని నమ్మాల్సిన అవసరం లేదు. రైతులకు వాస్తవ పరిస్థితిని తెలియజేయడంతో పాటు నీటి కోసం సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తున్నాం. అవసరమైన నీటిని అందుబాటులోకి తీసుకురావడమే మా లక్ష్యం" అని అన్నారు.

**నీటిని పొదుపుగా వినియోగించాలి**

ప్రాజెక్టులోకి నీరు వచ్చిన అనంతరం రైతులు నీటిని పొదుపుగా, అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ విజ్ఞప్తి చేశారు. ప్రతి ఎకరాకు నీరు అందేలా నీటి వినియోగంలో రైతులు సహకరించాలని కోరారు.

**అధికారులకు ఎమ్మెల్యే సూచనలు**

సమీక్షలో నీటిపారుదల శాఖ అధికారులు ప్రాజెక్టు పరిస్థితులు, నీటి లభ్యత, ఆయకట్టు అవసరాలు తదితర అంశాలను ఎమ్మెల్యేకు వివరించారు. రైతులకు సాగునీరు అందించే విషయంలో శాఖల మధ్య సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. 'రైతు ప్రయోజనమే నాకు ముఖ్యమైనది. డిండి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు అవసరమైన ప్రతి స్థాయిలో మాట్లాడి, సమన్వయం చేసి నీటిని తీసుకొచ్చేందుకు కృషి చేస్తాను" అని బాలు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు, దొంతినేని వెంకటేశ్వరరావు, ముత్యాల శశిధర్ రెడ్డి, గడ్డమీద సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణ

కామారెడ్డి ,సెప్టెంబర్ 24 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాబాన్సువాడలోని ఎస్.ఆర్.ఎన్.కె. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 29, 30 తేదీల్లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు రెండు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మీడియా అకాడమీ కార్యదర్శి నాగుల్లపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, శిక్షణలో చర్చించనున్న అంశాలు, జర్నలిస్టులకు అందించనున్న శిక్షణ వివరాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌కు మీడియా అకాడమీ కార్యదర్శి నాగుల్లపల్లి వెంకటేశ్వరరావు, ఛైర్మన్ ఓఎస్డీ రహ్మాన్, మేనేజర్ శైలేష్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను కలిసి శిక్షణ కార్యక్రమానికి ఆహ్వానించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యలు, అవసరాలను కూడా మీడియా అకాడమీ కార్యదర్శి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సెప్టెంబర్ 29, 30 తేదీల్లో నిర్వహించే శిక్షణలో సుమారు ఎనిమిది ముఖ్యమైన అంశాలపై నిపుణులతో జర్నలిస్టులకు శిక్షణ అందించనున్నారు. సమాచార హక్కు చట్టం, తప్పొప్పుల పరిశీలన, నేర వార్తల కవరేజ్, వార్తా కథనాల రూపకల్పన, వార్తా సేకరణ, వార్తల ప్రాధాన్యత నిర్ణయం, వాస్తవ నిర్ధారణ, మీడియా చట్టాలు--నైతిక నియమాలు, జర్నలిజంలో పాటించాల్సిన వృత్తిపరమైన ప్రమాణాలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. జర్నలిజం రంగంలో వేగంగా చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను పెంపొందించడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని మీడియా అకాడమీ కార్య దర్శి తెలిపారు. శిక్షణ ద్వారా పొందే జ్ఞానం జర్నలి స్టులు తమ రోజువారీ వృత్తి విధుల్లో మరింత సమర్థవంతంగా పనిచేయడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు రోజున నిర్వహించనున్న ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మీడియా అకాడమీ కార్యదర్శి ఆహ్వానించారు. ముగింపు కార్యక్రమానికి హాజరై జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడేందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మీడియా అకాడమీ కార్యదర్శి నాగుల్లపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు.

# భక్తి వెల్లువ.. ఆధ్యాత్మిక వైభవం







**-పాపిరెడ్డి కాలనీలో సిద్ధి వినాయక్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని నిమజ్జన వేడుకలు**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబరు 24,(తెలంగాణ పత్రిక)

విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి కృప కోసం భక్తులు నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాలు పాపిరెడ్డి కాలనీలో ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకున్నాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గం, లింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో సిద్ధి వినాయక్ యూత్ ఆధ్వర్యంలో గణనాథుని నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో, అత్యంత ఘనంగా నిర్వహించారు. నవరాత్రులపాటు విశేష పూజలు, అర్చనలు, హారతులతో కొలువుదీరిన గణనాథుడికి భక్తులు కన్నులపండువగా వీడ్కోలు పలికారు. ప్రత్యేక అలంకరణలతో సిద్ధం చేసిన గణేశుడి విగ్రహాన్ని భక్తుల జయజయధ్వానాల మధ్య ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. 'గణపతి బప్పా మోరియా.. మంగళమూర్తి మోరియా' అంటూ భక్తులు చేసిన నామస్మరణతో పాపిరెడ్డి కాలనీ ఆధ్యాత్మిక వాతావరణంలో తడిసిముద్దైంది. మహిళలు, యువత, చిన్నారులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు. భక్తిగీతాలు, మంగళ వాయిద్యాల నడుమ సాగిన ఊరేగింపు ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. గణనాథుడి అనుగ్రహంతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని, ప్రజల జీవితాల్లోని విఘ్నాలు తొలగి శుభాలు కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తి, ఆధ్యాత్మికత, ఐక్యతతో ఉత్సవాలను విజయవంతం చేసిన కాలనీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గణనాథుని నిమజ్జనం సందర్భంగా భక్తుల హృదయాల్లో భక్తి భావం, వీడ్కోలు సమయంలో ఆవేదన, మరోసారి గణపయ్యను ఆహ్వానించాలనే ఆకాంక్ష కనిపించింది. 'వచ్చే ఏడాది మళ్లీ రావాలి గణపయ్యా' అంటూ భక్తులు నినదిస్తూ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు..

## అంగన్వాడీ, ఆరోగ్య కేంద్రానికి సొంత నిధులతో ఫ్యాన్లు




తెలంగాణ పత్రిక, కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24:

హనుమాన్‌నగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రంలో ఫ్యాన్లు లేక సిబ్బంది ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. అశ్వంత్‌కుమార్ స్పందించారు. సిబ్బందికి అసౌకర్యం కలగకుండా తన సొంత నిధులతో ఫ్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా అశ్వంత్‌కుమార్ మాట్లాడుతూ.. ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రంలో ఫ్యాన్లు లేక సిబ్బంది ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్నానని తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించాలనే ఉద్దేశంతో తన సొంత నిధులతో ఫ్యాన్లను సమకూర్చినట్లు చెప్పారు. ప్రజలకు, సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



తెలంగాణ పత్రిక, కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24:

ప్రజా సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మేడ్చల్--మల్కాజిగిరి అర్బన్ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జే.కే. శేఖర్‌యాదవ్ అన్నారు. శివనగర్‌లోని ఎర్రబిల్డింగ్స్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శేఖర్‌యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఎర్రబిల్డింగ్స్‌లో నెలకొన్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐటీ కన్వీనర్ శ్రీకాంతాచార్యులు, రాజు యాదవ్, మౌనిక, శృతి, రాకేష్, ఆంజనేయులు, పండరి, యాదయ్య, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలకు హాజరై నివాళులర్పించిన కూన శ్రీశైలం గౌడ్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24:

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పలు దశదిన కర్మ కార్యక్రమాలకు హాజరై మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. గాంధీనగర్‌లోని ఎన్ఆర్ ప్యాలెస్‌లో జరిగిన కాంగ్రెస్ నాయకుడు, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ మంజుల్కర్ తండ్రి కీర్తిశేషులు మంజుల తిమ్మయ్య దశదిన కర్మ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. తిమ్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం షాపూర్‌లోని ఎం.జె. ఫంక్షన్ హాల్‌లో దుండిగల్‌కు చెందిన ఏలూరి శ్రీనివాస్ గౌడ్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

-నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ. డి. వి శ్రీనివాస రావు ఐపీఎస్



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 24 సెప్టెంబర్

కొంటూర్ చెరువు వద్ద శుక్రవారం జరగనున్న గణేష్ నిమజ్జనాల నేపథ్యంలో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ గురువారం పరిశీలించారు. నిమజ్జన ప్రాంతం, శోభాయాత్ర మార్గాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బారికేడింగ్, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. చెరువులో నిమజ్జనం సందర్భంగా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, వారు మద్యం సేవించి విధులకు హాజరు కాకుండా చూడాలని ఆదేశించారు. క్రేన్లను నడిపే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. శోభాయాత్ర సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా కీలక ప్రాంతాల్లో పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, నిమజ్జన ప్రాంతంలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ నిబంధనలు పాటించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, మున్సిపల్ కమీషనర్, సీఐ కృష్ణ మూర్తి, సందీప్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## కోటగిరిలో ఘనంగా వినాయకుని శోభాయాత్ర

-శ్రీ వివేకానంద పాఠశాల ఆధ్వర్యంలో..



కోటగిరితెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24.

శ్రీరామకృష్ణ సేవా సమితి, వివేకానంద పాఠశాల సౌజన్యంతో వినాయక శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థినిలు విద్యార్థులు,ఉపాధ్యాయులు, సేవా సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుడి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఏర్పాటు చేసి, మేళతాళాలు, భక్తి గీతాల నడుమ శోభాయాత్ర నిర్వహించారు. విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొని భక్తి గీతాలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. శోభాయాత్ర సాగిన మార్గంలో భక్తులు గణనాథుడిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు గోగినేని హన్మంత్ రావు మాట్లాడుతూ.... వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో పాటు ప్రశాంత వాతావరణంలో నిర్వహించామని తెలిపారు. విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావన తో పాటు ఐక్యత, సేవాభావాన్ని పెంపొందించ డమే కార్యక్రమం ఉద్దేశమ న్నారు. అనంతరం గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజిని శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనాలు ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,సెప్టెంబర్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని టేక్రియాల్ చెరువులో జరుగుతున్నా గణేష్ నిమజ్జన తిరును జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు వద్ద నిమజ్జనానికి చేపట్టిన ఏర్పాట్లను, భద్రతా చర్యలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని టేక్రియాల్ చెరువులో సుమారు 700కు పైగా గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేసే అవకాశం ఉన్నందున, అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చెరువు వద్ద పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు



చేయాలని, అనుమతి లేని వ్యక్తులు చెరువులోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసేందుకు అవసరమైన పెద్ద క్రేన్లను, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. చెరువు వద్ద వాటర్‌ప్రూఫ్ షామియానా ఏర్పాటు చేసి, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, అగ్నిమాపక శాఖలతో సమన్వయం చేసుకుంటూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ వైర్లు గణేష్ విగ్రహాలకు తగలకుండా తగిన ఎత్తులో ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 24, అధిక సంఖ్యలో గణేష్ విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే అవకాశం ఉన్నందున, చెరువు వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. విగ్రహాలు వరుస క్రమంలో నిమజ్జనం జరిగేలా తహసీల్దార్, పోలీస్, మున్సిపల్, ఇరిగేషన్, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు సమన్వయంతో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. భక్తులు, ప్రజలు నిమజ్జన కార్యక్రమంలో జాగ్రత్తలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# వినాయక నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

-వినాయక నిమజ్జనం బందోబస్తుపై సిబ్బందికి బ్రీఫింగ్
-నిమజ్జన వాహనాలపై ప్రత్యేక పర్యవేక్షణ
-ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 24 సెప్టెంబర్





వినాయక నిమజ్జనం సందర్భంగా మెదక్ పట్టణంలోని హెచ్ కన్వెన్షన్ హాల్‌లో బందోబస్తు విధులు నిర్వహించనున్న పోలీసు అధికారులు, సిబ్బందికి గురువారం మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జరిగేలా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 600 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిమజ్జన మార్గాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, చెరువుల వద్ద నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని, నిమజ్జన వాహనాలు నిర్దేశించిన మార్గాల్లోనే వెళ్లేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిమజ్జన వాహనాల డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపకుండా పర్యవేక్షించాలని సూచించారు. చెరువుల వద్ద భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ అన్నారు. కొంటూర్ చెరువు వద్ద గజ ఈతగాళ్లు, అత్యవసర స్పందనా సిబ్బంది, ఫైర్ సిబ్బంది పూర్తి అప్రమత్తంగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. విధులు నిర్వహించే ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సూచించారు. వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డియస్పి లు ప్రసన్న కుమార్, సుభాష్ చంద్ర బోస్, సీఐ లు సందీప్ రెడ్డి, మహేష్, కృష్ణ మూర్తి, రేణుక, శైలెందర్, ఎసై లు సిబ్బంది ఉన్నారు

## సహజ వాతావరణాన్ని పరిరక్షిస్తూ మల్లూరు ఆలయాన్ని అభివృద్ధి చేయాలి

-ఆలయ విశిష్టత ప్రతిబింబించేలా మాస్టర్ ప్లాన్
-భక్తులకు మెరుగైన సౌకర్యాలతో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి: మంత్రి సీతక్క

మంగపేట, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక):

మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాల్లోని సహజసిద్ధ వాతావరణాన్ని పరిరక్షిస్తూ, క్షేత్ర విశిష్టత ప్రతిబింబించేలా సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలోని శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి, మాస్టర్ ప్లాన్, చేపట్టాల్సిన పనులపై కలెక్టర్, దేవాదాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మల్లూరు క్షేత్రంలోని దట్టమైన అడవులు, వందల ఏళ్ల నాటి వృక్షాలు, స్వచ్ఛమైన గాలి, సహజ జలవనరులతో కూడిన ప్రకృతి సంపద ఎంతో అరుదైనదని అన్నారు. ఇలాంటి సహజ



వాతావరణాన్ని కొత్తగా సృష్టించలేమని, ఎంత ఖర్చు చేసినా కొనుగోలు చేయలేమని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి పనుల వల్ల ప్రకృతికి, స్థానికులకు ఎలాంటి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భక్తుల అవసరాలు, భవిష్యత్తులో పెరిగే రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, పారిశుద్ధ్యం, విశ్రాంతి ప్రదేశాలు, వాహనాల పార్కింగ్, రాకపోకలకు అనువైన మార్గాలు వంటి మౌలిక సదుపాయాలకు మాస్టర్ ప్లాన్‌లో ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఆలయ చరిత్ర, పురాణ నేపథ్యం, స్వామివారి విశిష్టతను భక్తులకు తెలియజేసేలా ఆకర్షణీయమైన శిల్పాలు, విగ్రహాలు ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్ర గొప్పతనం ప్రతిబింబించేలా ఆధ్యాత్మికత ఉట్టిపడే విధంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ మండపం విస్తరణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని, భక్తుల సౌకర్యార్థం వసతి గదులు, కల్యాణ మండపం, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రకృతి సంపదను కాపాడుతూనే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి మల్లూరు క్షేత్రాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు.

**గోశాలకు భూమిపూజ**

అంతకుముందు ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న గోశాలకు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, జిల్లా ఆత్మ చైర్మన్ చిటమట రఘు, కర్ల అరుణ, ఆలయ ఈఓ వీరస్వామి, తహసిల్దార్ తోట రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం నిల్వకు ప్రైవేట్ ఫంక్షన్ హాల్ పరిశీలన

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,సెప్టెంబర్ 24 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి డివిజన్‌లోని లింగంపేట మండలంలోని వరి ధాన్యం నిల్వ కోసం గోదాం తాత్కాలిక నిల్వ కేంద్రంగా వినియోగించేందుకు అందుబాటులో ఉన్న ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్‌లో అందుబాటులో ఉన్న స్థల విస్తీర్ణం, నేల పరిస్థితి, రహదారి సౌకర్యం, ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్‌కు ఉన్న అవకాశాలు, వెంటిలేషన్ తదితర అంశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వరి ధాన్యం నిల్వకు ప్రాంగణం ఎంతవరకు అనుకూలంగా ఉంటుందనే విషయంపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం సేకరణ సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన నిల్వ సామర్థ్యాన్ని ముందుగానే సమకూర్చుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న ప్రాంగణంలో నిల్వ చేయగల ధాన్యం పరిమాణాన్ని అంచనా వేసి, అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పద్ధతిలో ధాన్యం నిల్వ చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని సూచించారు. సాంకేతిక, మౌలిక సదుపాయాలు, నిల్వ సామర్థ్యం, రవాణా సౌకర్యాలు తదితర



అంశాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర సాధ్యాసాధ్యాల నివేదికను సిద్ధం చేసి తదుపరి చర్యల కోసం సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, సివిల్ సప్లైస్ అధికారి వెంకటేష్, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ ప్రవీణ్, ఎంపీవో, ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్, ఏఈ ఇరిగేషన్, ఏఈ ఆర్‌అండ్‌బీ, ఏఈ మిషన్ భగీరథ, డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్, పంచాయతీ కార్యదర్శి, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 4న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలు

-నిబంధనల ప్రకారం పారదర్శకంగా, క్రమబద్ధంగా
-ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొత్తం 23 నామినేషన్లు
-ఎన్నికల అధికారి, ఆర్డీవో డా.ఖ. రమాదేవి,

మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) 24 సెప్టెంబర్





ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మెదక్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొత్తం 23 నామినేషన్లు స్వీకరించినట్లు ఎన్నికల అధికారి, ఆర్డీవో డా.ఖ. రమాదేవి, మెదక్ తెలిపారు. నామినేషన్ల పరిశీలన 25.09.2026 తేదీన నిర్వహించబడుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు 26.09.2026 తేదీన అవకాశం కల్పించడంతో పాటు, అదే రోజు తుది నామినేషన్ల జాబితాను ప్రచురించనున్నారు. మెదక్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ 04.10.2026 తేదీన నిర్వహించబడుతుంది. ఎన్నికల ప్రక్రియను సంబంధిత నిబంధనల ప్రకారం పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు ఎన్నికల అధికారి డా. రమాదేవి తెలిపారు.

# ప్రీ ప్రైమరీ విద్యతోనే పటిష్టమైన విద్యాభ్యాసానికి పునాది

-చిన్నారుల విద్యాభ్యాసంలో ప్రీ ప్రైమరీ దశ ఎంతో కీలకం
-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 24)





చిన్నారుల విద్యాభ్యాసంలో ప్రీ ప్రైమరీ దశ ఎంతో కీలకమని, ఈ దశ నుంచే విద్యార్థులకు పటిష్టమైన విద్యా పునాది ఏర్పడేలా బోధనా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఉపాధ్యాయులకు సూచించారు. వంగూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రీ ప్రైమరీ తరగతులను అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యార్థులకు అందిస్తున్న బోధనా విధానం, హాజరు, మౌలిక సదుపాయాలపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ దశలోనే చిన్నారుల్లో చదువుపై ఆసక్తి, భాషా పరిజ్ఞానం, సంఖ్యా జ్ఞానం, ఆలోచనా శక్తి, సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాలు పెంపొందేలా బోధన అందించాలని సూచించారు. ఆటలు, కథలు, పాటలు, చిత్రాలు, వివిధ విద్యా కార్యకలాపాల ద్వారా చిన్నారులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యా సామర్థ్యాన్ని నిరంతరం పరిశీలిస్తూ, చదువులో వెనుకబడుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. చిన్నారులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా తల్లిదండ్రులతో సమన్వయం చేసుకోవాలని, వారికి ఆహ్లాదకరమైన, సురక్షితమైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ప్రీ ప్రైమరీ తరగతులకు హాజరవుతున్న చిన్నారులకు అవసరమైన ఫర్నిచర్, తాగునీరు, పరిశుభ్రమైన తరగతి గదులు, మరుగుదొడ్లు, ఆటలు మరియు అభ్యసనానికి అవసరమైన విద్యా సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చిన్నారుల వయస్సు, అభ్యసన స్థాయికి అనుగుణంగా తరగతి గదులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల సామర్థ్యాలను బలోపేతం చేయడం ద్వారా తదుపరి తరగతుల్లో వారు మెరుగైన విద్యా ప్రగతి సాధించేలా పటిష్టమైన పునాది వేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, ఈడబ్ల్యూడీసీ ఈఈ రామచందర్, ఇంజనీరింగ్ అధికారులు, వంగూరు తహసీల్దార్ మురళీమోహన్, ఎంపీడీవో శారద, మండల విద్యాధికారి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితురాలికి కౌన్సిలర్ దండు సారయ్య ఆపన్నహస్తం

-రూ.10వేల ఆర్థికసాయం అందజేసి మానవత్వం చాటుకున్న జననేత దండు సారయ్య

తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(సెప్టెంబర్24):



పట్టణంలోని జేకే కాలనీకి చెందిన శ్రీవల్లి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యపరీక్షలు నిర్వహించిన అనంతరం ఆమెకు క్యాన్సర్ మూడోదశలో ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న శ్రీవల్లి కుటుంబానికి క్యాన్సర్ చికిత్స మరింత భారంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న ఇల్లందు మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య మానవతా దృక్పథంతో స్పందించి తనవంతు సహాయంగా రూ.10వేల ఆర్థికసహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి చికిత్స కొనసాగించేందుకు అండగా ఉంటామని హామీని చ్చారు. ఈ సందర్భంగా దండు సారయ్య మాట్లాడు తూ.. ఆపదలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడం ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. శ్రీవల్లి క్యాన్సర్ చికిత్సకు మరింత ఆర్థికసహాయం అవసరముందని దాతలు, సేవాసంస్థలు, మానవతావాదులు ముందుకువచ్చి తమకు తోచినంత సహాయం అందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. క్యాన్సర్‌తో పోరాడుతున్న శ్రీవల్లి చికిత్సకు సహాయం చేయదలచిన దాతలు ఫోన్‌పే, గూగుల్‌పే నంబర్ 9391522612 కు తమకు తోచిన ఆర్థికసహాయం అందించాలని దండు సారయ్య విజ్ఞప్తి చేశారు. విషయం తెలుసుకున్న వెంటనే స్పందించి ఆర్థికసాయం అందజేసిన మానవతామూర్తి, జననేత సారయ్య అని పట్టణ ప్రజలు కొనియాడారు.

# తెలంగాణ ఉద్యమకారులు సెప్టెంబర్ 2న యాదగిరిగుట్టకు తరలిరండి

జగిత్యాల, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక):



ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చలో యాదగిరిగుట్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం పిలుపునిచ్చింది. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహ స్వామి సన్నిధిలో సంబరాలు చేసుకోవడం చాలా అనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను గురువారం జిల్లా కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు జవ్వాజి శంకర్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణాలర్పించి ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన అంశం ఉద్యమకారుల సంక్షేమం 250 చదరపు గజాల స్థలము 25 వేల రూపాయల పింఛన్ వారికి ఇచ్చిన హామీల అమలు కోసమే ఈ యాదగిరిగుట్ట కార్యక్రమం అని తలపెట్టామన్నారు. ఉద్యమకారులంత అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు రాగుల రాజు జనగాం రాజిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి కన్వీనర్ కొండ్ర ప్రేమ్ సంయుక్త కార్యదర్శి మరాఠి గంగారెడ్డి వేముల రాకేష్ పట్టణ కోశాధికారి పరకాల వేణు గోపాల్ ప్రచార కార్యదర్శి సీనియర్ ఉద్యమ నాయకులు చేని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# దళిత బిడ్డను ఆదుకోవాలని వేడుకోలు

-నీట్ పరీక్ష లో ప్రతిభ చాటిన పేదింటి విద్య కుసుమానికి ఆర్థిక కష్టాలు...

పాలకుర్తి/తొర్రూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి
పున్నం సారయ్య

పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన కొమ్ము ప్రకాష్ ం/శీ దేవిడ్ (శ్రీష్వ) తల్లి కొమ్ము పద్మ భర్త చనిపోయిన దగ్గర నుండి ఇండ్లలో పనిచేస్తూ తన కుమారుని చదివించు కొన్నది తన ఆర్థిక స్తోమత అంతంత మాత్రం ..తన కొడుకును ఆదుకోవాలని ఆ తల్లి ఆవేదన కొమ్ము ప్రకాష్ కష్టపడి చదివి నీటిలో ప్రతిభ కనబరిచి సురభి మెడికల్ కాలేజీ సిద్దిపేట జిల్లాలో ఎంబీబీఎస్ సీటు సాధించడం గ్రామానికి తల్లిదండ్రులకు ఎంతో గర్వకారణంగా నిలిచాడు కటిక పేదరికంలో ఉన్న కొమ్ము ప్రకాష్ కు ఉండటానికి కనీసం ఇల్లు కూడా లేదు. భూమి లేదు. పేదరికంలో ఉన్న కొమ్ము ప్రకాష్ ను ఆదుకోవాలని అతడి వైద్య విద్యకు అవసరమైన ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నాను...

Roll No..4206203140
NEET Score.386
NEET Rank..307629
Caste..SC2
NEET Percentage..84.4924359



జవశ్రీశ్రీ చీశీ..9347260970,,
9963385283

## ట్రిపుల్ ఆర్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

-రైతులకు ఇలాంటి ఇబ్బంది కలగరాదు
-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 24

జిల్లాలో ట్రిపుల్ ఆర్ భూములను పకడ్బందీగా జాయింట్ సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో డిఆర్ఓ, ఆర్డిఓ, ఏడి సర్వే, తహసిల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో ట్రిపుల్ ఆర్ సంబంధించిన భూములను ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు కలసి జాయింట్ సర్వే నిర్వహించాలని, రెవెన్యూ, ఫారెస్ట్ బౌండరీలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ,ట్రిపుల్ భూముల్లో రీ సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు.రైతులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా రెవెన్యూ, అటవీ భూముల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, డీఎఫ్ఓ జో.జి నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, ఏడి సర్వే కిషన్, తాహాసిల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

-జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు
-లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డు లు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



కామారెడ్డి ,సెప్టెంబర్ 24 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్రంలో గల కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతూ వారికి అండగా నిలుస్తుందని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు అన్నారు. గురువారంకామారెడ్డి జిల్లాజుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్ మండలానికి చెందిన వివిధ గ్రామాల లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అందజేశారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు జవీ=ఖీ చెక్కులు అలాగే కళ్యాణ లక్ష్మి -- షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అందజేశారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత కళ్యాణ లక్ష్మి -- షాది ముబారక్ చెక్కుల పంపిణీ అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రయోజనాల అందజేత ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చికోటి మనోజ్ కుమార్ గారు, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ ప్రజా పండరి గారు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జంగరాయి గ్రామంలో విషాదం

-ప్రమాదవశాస్తూ బస్సు కింద పడి విద్యార్థిని మృతి

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక)



ప్రమాదవశాస్తు స్కూల్ బస్సు టైర్ కిందపడి ఓ విద్యార్థిని మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. మండల పరిధి జంగారాయి గ్రామానికి చెందిన బొమ్మరబోయిన కృష్ణ-లావణ్య దంపతుల మూడవ కుమార్తె కీర్తన(6) చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని సరస్వతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో యూకేజీ చదువుతుంది. గురువారం సాయంత్రం బస్సులో తిరిగి ఇంటికి వస్తూ ,తన ఇంటి దగ్గర బస్సు ఆగడంతో కీర్తన బస్సు దిగి ముందుకు నడుస్తుండగా, బస్సు డ్రైవర్ గమనించలేదు వెనకాల కి టర్న్ చేస్తూ ముందుకు తీయగా బస్సు ముందు బంపర్ తాకి వెనుక టైర్ కింద పడి పోగా తీవ్ర గాయాలైన కీర్తనను తూప్రాన్ లో గల ఆసుపత్రికి తగలించగా అక్కడి వైద్యులు చూసి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించినట్టు తెలిపారు. ఈ సంఘటన చూసి.కీర్తన తల్లిదండ్రుల రోధన మిన్నంటాయి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి

# హుడా కాలనీ గణేష్ వద్ద అన్న సమారాధన ( అన్నదానం) కార్యక్రమం






తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 24.

శేర్లింగంపల్లి పరిధిలోని హుడా కాలనీలో కూడా గణేష్ ఉత్సవ కమిటీ వారు గణేష్ పండుగ సందర్భంగా . ఈరోజు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. రాజకీయ నాయకులు. సామాన్య భక్తులు గణేష్ మండపం వద్దకి వచ్చి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించి పునీతులైనరని కమిటీ వారు తెలిపారు. అన్న సమానదాన కార్యక్రమానికి సామాన్య భక్తులు 3000 మందికి పైగా వచ్చి స్వామివారి అన్న సమారాధన కార్యక్రమం విజయవంతం చేశారని కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజకీయ నాయకులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుడి ప్రవీణ్,సునీల్, శేర్లింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగదీశ్వర్ గౌడ్. పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేశారని. అలాగే రేపు ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని కార్యక్రమంలో ముందుగా లడ్డు వేలం పాట నిర్వహిస్తామని హుడా కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ వాళ్లు తెలిపారు.

# రెండు నెలల చిన్నారికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత

**-అనీమియా వ్యాధితో వైద్యశాలలో చికిత్స పొందుతున్న చిన్నారి**
**-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు**

కామారెడ్డి ,సెప్టెంబర్ 24, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న రెండు నెలల చిన్నారికి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాద రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వారికి కావాల్సిన రక్తాన్ని సకాలంలో అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి నిరంతరాయంగా కృషి చేస్తున్నామని 2007 నుండి వేలాది మందికి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందని, తల సేమియా బాధిత చిన్నారులకు ఐదువేల యూనిట్ల రక్తాన్ని సేకరించి అందజేయడం జరిగిందని అన్నారు.రక్తం దొరకక ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదని లక్ష్యంతో పనిచేస్తున్నామని,రక్త కొరత లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. రక్తదానానికి సహకరిస్తున్న రక్తదాతలకు,మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రశాంత్ నగర్ గణనాథ మండపంలో మహా అన్నసమారాధన

**-చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో 2500 మందికి అన్న ప్రసాద వితరణ.**

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 24.




శేరిలింగంపల్లి ప్రశాంత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం గణనాథ మండపం వద్ద బిజెపి రాష్ట్ర నాయకుడు చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మహా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా 2500 మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన పుట్టిన రోజు సెప్టెంబర్ 17 మొదలు అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా సేవా సంకల్ప్ అభియాన్ పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చింతకింది గోవర్ధన్ గౌడ్ తెలిపారు. ఈ క్రమంలోనే వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఐదు గణనాథ మండపాల వద్ద అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించానని అన్నారు. ఆదర్శ్ నగర్ కాలనీ, లింగంపల్లి రేయిన్ ట్రీ కమ్యూనిటీ, గోపి నగర్ బజరంగ్ యూత్ గణనాథ మండపాల వద్ద వెయ్యి మంది చొప్పున ఇప్పటికే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉత్సాహంగా పూర్తి చేశామన్నారు. ప్రశాంత్ నగర్ కాలనీ గణనాథ మండపం వద్ద 2500 మందికి పైగా అన్న ప్రసాద వితరణకు అవకాశం కల్పించిన కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, పరిసర కాలనీల ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూరాలకు కృష్ణమ్మ జలాలు.. రైతులకు కాంగ్రెస్ భరోసా

**-కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి**

కల్వకుర్తి, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాల నుంచి జూరాల ప్రాజెక్టుకు వారాబందీ (ఆన్--ఆఫ్) విధానంలో నీటిని విడుదల చేసేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకరించడంపై కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయానికి కర్ణాటక ప్రభుత్వం, ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరఫున, పాలమూరు రైతాంగం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.రైతుల పంటలు ఎండిపోకుండా, సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం అభినందనీయమన్నారు. జూరాల ప్రాజెక్టుకు నీరు చేరితే ఆయకట్టు రైతులకు సాగునీటి భరోసా కలుగుతుందని, పాలమూరు రైతు కుటుంబాలకు ఊరట లభిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి తదితర ప్రజాప్రతినిధులు కర్ణాటక ప్రభుత్వంతో జరిపిన చర్చలు సానుకూల ఫలితాన్ని ఇవ్వడం రైతులకు ఉపశమనం కలిగించే అంశమని విజయ్ కుమార్ రెడ్డి అన్నారు.రైతు ప్రయోజనాల కోసం రాష్ట్రాల మధ్య సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, కృష్ణమ్మ జలాలతో పాలమూరు ప్రాంతం పచ్చగా మారాలని ఆకాంక్షించారు. జూరాల ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి




**-హాస్టల్ ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి**
**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-సిరిసిల్లలోని గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్,24, తెలంగాణ పత్రిక.

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకొని.. వారి హాజరు రిజిస్టర్ పరిశీలించారు. మెనూ చార్ట్ పరిశీలించి.. కిచెన్ గోదాంలో బియ్యం, పప్పులు, కూరగాయలు ఇతర ఆహార పదార్థాలను నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఈ రోజు ఆహార పదార్థాలు సిద్ధంగా ఉన్నాయో పరిశీలించారు.అనంతరం వసతి గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. హాస్టల్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు హాస్టల్ లో వసతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం చదవాలని, అనుకున్న లక్ష్యం చేరుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

# బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదు

**-గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తీవ్ర ఖండన.**
**-మేము తలుచుకుంటే కాలనీలో తిరగలేరని హెచ్చరిక.**
**-ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపితే బెదిరింపులా.**
**-అభివృద్ధిని ఓర్వలేకే కొందరు అనవసర వివాదాలకు తెరలేపుతున్నారు.**
**-ఎమ్మెల్యే సహకారంతో డివిజన్ ను ఎంతో అభివృద్ధి చేశాను మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.**

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 24.




శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీలో బీటీ రోడ్డు నిర్మాణం పూర్తవడంతో, ఉమా సఫైర్ హైట్స్‌కు చెందిన ఓ కాలనీ వాసి అభివృద్ధి పనులకు కృతజ్ఞతలు తెలుపుతూ వాట్సాప్ గ్రూప్‌లో పోస్ట్ చేయడాన్ని పురస్కరించుకుని కొందరు కాలనీ నాయకులు, పార్టీ నాయకులు తనపై వేధింపులకు పాల్పడుతున్నారంటూ ప్రసన్న కుమారి ఆవేదన వ్యక్తం చేసినట్లు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి తెలిపారు. అలాంటి వారిని మేము తలుచుకుంటే బయట తిరగనియ్యమని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హెచ్చరించారు. ఒక మహిళ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ప్రజా సమస్య పరిష్కారానికి కృషి చేసిన వారిని అభినందిస్తే ఆమెను వేధించడం,బెదిరించడం సరైన విధానం కాదని గంగాధర్ రెడ్డి అన్నారు.ఇది చూసిన కొందరు పార్టీ నాయకులమని చెప్పుకునే వారు తమ కార్యకర్తలను గంగాధర్ రెడ్డి పేరు చెప్పవద్దు అంటూ భయపెట్టే ప్రయత్నాలు చేస్తూ మరోసారి ఆయన పేరు చెప్తే కాలనీలో తిరగనివ్వమంటూ సదరు మహిళ ను బెదిరించడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాజకీయ విభేదాలు ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తం చేయాలని సూచించారు. తాను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే తో కలిసి డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేశామని గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్‌లోని బస్తీలు, కాలనీలు, ప్రధాన రహదారులు, డ్రైనేజీ, మంచినీరు, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ఇక్కడ స్థానికుడిగా 20 సంవత్సరాల నుండి అప్పటి ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, బిజెపి నేత రవి కుమార్ యాదవ్ ల నేతృత్వంలో పనిచేస్తూ స్థానికులకు ఎలాంటి సమస్య లేకుండా చూస్తున్నాము పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి కొనసాగుతుంది అని గంగాధర్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ భేదాలను పక్కనపెట్టి నల్లగండ్ల హుడా కాలనీ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని కోరారు. ప్రజా సమస్యలు, కాలనీల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని గంగాధర్ రెడ్డి తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి అవసరమైన చోట సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఒక మహిళను వేధిస్తున్నారనే ఆరోపణలపై సంబంధిత నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రజాస్వామ్య విలువలు, మహిళల గౌరవాన్ని కాపాడేలా వ్యవహరించాలని గంగాధర్ రెడ్డి సూచించారు. తప్పుడు ప్రచారం చేస్తూ, బురదజల్లే ప్రయత్నం చేసిన చేసినా, చట్టపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. బెదిరింపులకు పాల్పడుతున్న వారికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గారి దృష్టికి తీసుకెళ్లి తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై ఫిర్యాదు చేస్తానని తెలిపారు. ఎవరు కూడా ఆధైర్య పడవద్దని, తాను అండగా ఉంటానని వారికి భరోసానిచ్చారు. అభివృద్ధి విషయంలో కానీ,తన కార్యకర్తలు,నాయకుల పట్ల నమ్మకంగా ఉంటూ వారికి అండగా నిలబడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్, నల్లగండ్ల డివిజన్ అధ్యక్షులు కిషన్ గోలి, సీనియర్ నాయకులు లక్ష్మణ్, శేఖర్ , రాకేష్,అనుష్మాన్ మిశ్రా, రంజిత్ పూరి, దొర బాబు, మహేష్, ప్రసన్న కుమారి, ఉదయ లక్ష్మీ, శ్రీ లక్ష్మీ,హేమ నళిని,తదితరులు పాల్గొన్నారు

# వాజేడు తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రక్షాళన చేయాలి

-జి ఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి
-గిరిజనుల సమస్యలను పట్టించు కోని రెవిన్యూ శాఖ
-సీపీఐ మండల కార్యదర్శి నల్లేబోయిన రవి.

వెంకటాపురం. (నూగురు) సెప్టెంబర్ 24 తెలంగాణ పత్రిక:




మూడు రోజుల నుండి గిరిజన రైతులు రిలే నిరాహార దీక్షలు చేస్తూ ఉంటే రెవిన్యూ అధికారుల్లో ఏ మాత్రం చలనం లేదని గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి ఆరోపించారు. ఏ ఎన్ ఎస్ ఆధ్వర్యంలో గిరిజనరైతులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలను మూడో రోజు పూనెం సాయి గురువారం ప్రారంభించి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం అయన మాట్లాడుతూ వాజేడు మండలం లో ఆదివాసీల పట్టా భూములు వలస గిరిజనేతరులు కబ్జా చేస్తూ ఉన్నా రెవిన్యూ అధికారుల్లో ఏ మాత్రం చలనం లేదని మండిపడ్డారు. రెవిన్యూ కార్యాలయాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీలు రెవిన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షణాలు చేసి అధికారులు పట్టించుకోవడం లేదని ఆదివాసీలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఎడజర్ల పల్లి ఆదివాసీల అసైన్మెంట్ పట్టా భూములు గిరిజనేతరులు కబ్జా చేసి అక్రమంగా అనుభవిస్తూ ఉంటే రెవిన్యూ అధికారులు నిద్ర పోతున్నారా ఆగ్రహం వ్యక్తం చేస్తారు. అధికార పార్టీ నాయకుల చెప్పు చేతల్లో తహసీల్దార్ ఉంటున్నారని ఆరోపించారు. వాజేడు మండల ప్రజల సమస్యలు పరిస్కారం కావాలి అంటే తక్షణమే తహసీల్దార్ ను బదిలీ చెయ్యాలని అయన కలెక్టర్ ని కోరినారు. ఎడజర్ల పల్లి ఆదివాసీల సమస్యను పరిష్కరించాలని లేకుంటే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతాని హెచ్చరించారు. ఆదివాసీలు రాజకీయ పార్టీల కు దూరంగా ఉన్నారోజే చట్టాలు అమలు అవుతాయని పిలుపునిచ్చారు. సీపీఐ పార్టీ నాయకులు మండల కార్యదర్శి నల్లేబోయిన రవి ఈ దీక్షా శిభీరానికి చేరుకొని మద్దతు తెలిపినారు. ఏ ఎన్ ఎస్ ఆధ్వర్యంలో గిరిజన రైతులు చేపట్టిన దీక్ష న్యాయ బద్ధమైనదని వ్యాఖ్యణించారు. గిరిజనుల పట్టా భూములు అన్యాక్రాంతం అవుతూ ఉంటే రెవిన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. గిరిజనుల సమస్యల పట్ల సీపీఐ పార్టీ ఎప్పుడు గిరిజనుల పక్షాన ఉండి పాలకులను ప్రశ్నిస్తుందని అన్నారు. ఎడజర్ల పల్లి గిరిజనుల భూమిని వారికీ తిరిగి ఇప్పించాలని రెవిన్యూ అధికారులను కోరినారు. గిరిజనుల సమస్యల పైన రెవిన్యూ అధికారుల చిత్తశుద్ధి కరువైందన్నారు. ఈ కార్యక్రమంలో అట్టం భద్రమ్మ, తలండి. లక్ష్మి,అట్టం నర్సక్క, అట్టం సౌందర్య, ఏ ఎన్ ఎస్. ములుగు జిల్లా అధ్యక్షులు ఎట్టి.విద్యాసాగర్ మోడెమ్ నాగరాజు మండల అధ్యక్షుడు, సోషల్ మీడియా రాష్ట్ర ప్రతినిధి పాయం అజయ్, వెంకటాపురం. ఏఎన్ఎస్. మండల అధ్యక్షుడు వాసం నాగరాజు, కణితి విజయ్ ఏ ఎన్ ఎస్.జిల్లా ఉపాధ్యక్షులు, కుంజా మహేష్. ఏ ఎన్ ఎస్. జిల్లా కన్వీనర్ , బోడెబోయిన.సురేష్, తలండి సంతోష్ ,అట్టం.జగదీష్ తల్లాడి.ప్రసాద్.

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు భారీ ధర్నా





-విద్యుత్ సరఫరా సాగునీటి విడుదలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
-పోలీసుల బారికేడ్లను దాటి లోపలికి వెళ్లేందుకు బీఆర్ఎస్ శ్రేణుల యత్నం

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 24:
(తెలంగాణ పత్రిక):-

రైతులకు వ్యవసాయ విద్యుత్ సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ రెండు పంటలకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి సూచనతో, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో గురువారం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. రాష్ట్రంలో విద్యుత్, సాగునీటి సమస్యలపై బీఆర్ఎస్ ఇప్పటికే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోంది. ధర్నా అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. భారీగా పోలీసు బలగాలను మోహరించి బారికేడ్లు ఏర్పాటు చేసి బీఆర్ఎస్ శ్రేణులను ఎక్కడికక్కడ నిలువరించారు. మొదట మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్లాంటు లోపలి వెళ్లి సి.ఈ ని కలిసి ఎంత ఉత్పత్తి అవుతుంది తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, సాగుకు అవసరమైన నీటిని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ రైతులకు సరిపడా విద్యుత్ అందడం లేదని ఆరోపించారు. ఆనాడు మా హయంలో అందరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పమని కాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలను ఆంధ్రా వ్యక్తులకు అమ్ముకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ గౌరవ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇక్కడ 4వేల మెగావాట్ల విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేస్తే చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం బొగ్గు సరఫరా చేయకుండా అమ్ముకొని విద్యుత్ ఉత్పాదనలో ఆటంకం కల్పిస్తున్నారని వాపోయారు.. రైతులకు సాగు సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, రెండు పంటలకు అవసరమైన సాగునీటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం సరికాదని అన్నారు. రైతుల పంటలు ఎండిపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను సక్రమంగా అందించాలని, సాగునీటి విడుదలపై స్పష్టమైన చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సి కోటిరెడ్డి, జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్ నాయక్, మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే లు కంచర్ల భూపాల్ రెడ్డి,నోముల భగత్, పైళ్ళ శేఖర్ రెడ్డి, గాదరి కిషోర్,ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, తిప్పన విజయసింహ రెడ్డి, రాష్ట్ర నాయకులు పిల్లుట్ల రఘు, నరసింహ రెడ్డి, ఇస్లావాత్ రామచందర్ నాయక్,పల్లె రవి, చింతల వెంకటేశ్వరా రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, దుర్గంపూడి నారాయణ రెడ్డి, మందడి సైది రెడ్డి, ఎండి.యూసుఫ్,బైరం సంపత్, ధనావత్ చిట్టిబాబు నాయక్, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, వీరకోటి రెడ్డి, అంగోతు హతిరాం నాయక్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మట్టపల్లి సైదయ్య యాదవ్, పాలుట్ల బాబయ్య, బాలాజీ నాయక్, కుర్ర శ్రీను, ఎండి.ఇలియాస్ ఖాన్, చౌగాని బిక్షం గౌడ్, వేలిచేటి రామకృష్ణ, మరేడ్డి, బండి వెంకటేశ్వర్లు, సోము సైది రెడ్డి, బాల సత్యనరయన, రాయికింది సైదులు, కొనకంచి సత్యనారాయణ, వింజం శ్రీధర్, బారేద్ది అశోక్ రెడ్డి, పాశం నరసింహ రెడ్డి,లావుడి సుధాకర్ నాయక్, సంతోష్ రెడ్డి,శ్రావణ్ రెడ్డి, కట్టా మల్లేష్ గౌడ్, రామవాత్ వినోద్ నాయక్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్, పెద్దపంగా సైదులు, చలికంటి యాదగిరి, నంద్యాల శ్రీరాం రెడ్డి, ఒగ్గు జానయ్య, గుగులోతు వీరబాబు, యర్రమల్ల దినేష్, ఎండి. షోయబ్, కొండరాపు బ్రదర్స్, రఫీ, బైరం గోపి, భూక్యా రాంబాబు, కొనకంచి శేఖర్, మాతంగి రవి, అనిల్ నాయక్, పునాటి లక్ష్మి నారాయణ, పాచు నాయక్, ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, లావూరి శ్రీను, ధనావత్ శ్రీను నాయక్, గడ్డం వెంకన్న, బాల శంకర్ నాయక్, మాలోతు కిషన్ నాయక్, మస్తాన్ నాయక్, షైక్ మస్తాన్, కోట్యా నాయక్, మారుతి వెంకట్ రెడ్డి, పలసాని రాంరెడ్డి, కందుల నాగిరెడ్డి, హనిమి రెడ్డి, వంకుడోతు రావినదర్ నాయక్, టక్కు రమేష్ నాయక్, మాలవాత్ రవీందర్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భోగ్ భాండారోపై గ్రామాల్లో విస్తృత ప్రచారం





తాండూర్ - తెలంగాణ పేటిక:

సత్గురు సేవాలాల్ మహారాజ్ మహాభోగ్ భాండారో పూజ కార్యక్రమానికి ప్రజలను ఆహ్వానిస్తూ తాండూర్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో గోర్ సిక్వాడి--రాష్ట్రీయ గోర్ సేనా ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈనెల 27న తాండూర్‌లోని సింధు డిగ్రీ కళాశాల సమీపంలోని వినాయక కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరుకావాలని గ్రామాల ప్రజలకు నిర్వాహకులు వివరించారు.దకార్యక్రమం ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతి గ్రామంలో ప్రజలను కలిసి ఆహ్వానించినట్లు తెలిపారు. బంజారా సోదరులు, సోదరీమణులు, యువతీ యువకులు, మహిళలు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి నాయకులు కుటుంబ సమేతంగా కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో సత్గురు సేవాలాల్ మహారాజ్ మహాభోగ్ భాండారో పూజ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ప్రజలకు తెలియజేశారు. తాండూర్ నియోజకవర్గంతో పాటు వికారాబాద్ జిల్లా పరిధిలోని ప్రజలు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. భోగ్ భాండారో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామస్థాయి నుంచి విస్తృతంగా ప్రజలను సమీకరించే చర్యలు చేపట్టినట్లు గోర్ సేన ప్రతినిధులు తెలిపారు. ప్రతి గ్రామం నుంచి భక్తులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా ప్రచారం నిర్వహించినట్లు పేర్కొన్నారు. సత్గురు సేవాలాల్ మహారాజ్ పూజా కార్యక్రమంలో పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు సమాజంలోని ప్రజల మధ్య ఐక్యతను చాటాలని నిర్వాహకులు కోరారు. గ్రామాల్లో ప్రచారం ముగిసిన నేపథ్యంలో ఈనెల 27న తాండూర్‌లో జరిగే మహాభోగ్ భాండారో కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని గోర్ సిక్వాడి--రాష్ట్రీయ గోర్ సేనా ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# క్రాప్ బుకింగ్ లో వేగం పెంచాలి

-జిల్లాలో ఎరువులకు కొరత లేదు
-ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం లక్ష్యం చేరుకోవాలి
-ప్రత్యామ్నాయ పంటల సాగును పెంచాలి
-వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పీఏసీ ఎస్ సెక్రటరీలు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, మార్క్ ఫెడ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్,24, తెలంగాణ పత్రిక.

వ్యవసాయ శాఖ అధికారులు క్రాప్ బుకింగ్ లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.క్రాప్ బుకింగ్, ఎరువుల సరఫరా, ఆయిల్ పామ్ సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగు పై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పీఏసీ ఎస్ సెక్రటరీలు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, మార్క్ ఫెడ్ అధికారులతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు క్రాప్ బుకింగ్ 56 శాతం పూర్తి అయిందని, మిగతా బుకింగ్ ను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ.. పర్యవేక్షణ చేస్తూ లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. 23వేల మెట్రిక్ టన్నులు సరఫరా..జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో వివిధ పంటల సాగు కోసం వ్యవసాయ శాఖ అంచనాల మేరకు మొత్తం 21,000 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటి వరకు 23 వేల మెట్రిక్ టన్నులు విక్రయాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఇంకా రెండు వేల మెట్రిక్ టన్నుల ఎరువులు నిలువ ఉన్నాయని, జిల్లాలో ఎరువులకు కొరత లేదని స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు.ఆయిల్ పామ్ సాగువైపు ప్రోత్సహించాలి.ఆయిల్ పామ్ తో వచ్చే లాభాలు, ప్రభుత్వ సబ్సిడీపై రైతులకు అవగాహన కల్పిస్తూ.. సాగు వైపు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఆయిల్ పామ్ మద్దతు ధర, దిగుబడి రైతులకు కలిగే ఆర్థిక ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సబ్సిడీలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు అందుబాటులో ఉండాలని ఉద్యాన, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆయిల్ పామ్ టన్ను ధర ప్రస్తుతం రూ. 24025 ఉందని వెల్లడించారు. రైతుల నుంచి ప్లాంట్, డ్రిప్ డీడీలు తీసుకుని సాగు లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. జిల్లాలోని ఆయా మండలాల్లో ఆయిల్ పామ్ దిగుబడి వస్తుందని, జిల్లాకు సమీపంలోనే ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. రైతులను ప్రోత్సహించాలని పిలుపు నిచ్చారు. లాభాలు వివరించాలి.ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదు అవుతుందని తెలిపారు. రైతులు ప్రత్యామ్నాయ



పంటలు సాగు చేయాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, పీ ఏ సీ ఎస్ అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని పిలుపు నిచ్చారు. ఆయిల్ పామ్, కూరగాయలు, పండ్ల తోటలు, పప్పు ధాన్యాలు, ఇతర పంటలు సాగు చేసేలా .. లాభాలు వివరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఆర్.శరత్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారిణి అఫ్జల్ బేగం, సహకార శాఖ అధికారి రామకృష్ణ, ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

# ప్లాస్టిక్ ను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి



ముధోల్:24సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సర్పంచ్ షబానా ఎజాజ్ ఉద్దీన్,పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, పర్యావరణ నష్టాలను ప్రజలకు వివరిస్తూ వాటి వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని సూచిస్తున్నారు.గ్రామపంచాయతీ తరపున నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. దీంతో అన్నదాన కార్యక్రమాలు,వివాహాలు, శుభకా ర్యాలు,ఇతర సామూహిక కార్యక్రమాల్లో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులకు బదులుగా స్టీల్ ప్లేట్లు, గ్లాసులను వినియోగించే విధానం పెరుగు తోంది.ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను గురించి వివరించారు.ప్రజల భాగస్వామ్యంతోనే ప్లాస్టిక్ రహిత గ్రామంగా సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

# టైగర్ క్యాపిటల్‌లో 110కుపైగా ఉద్యోగ అవకాశాలు

-అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలి..

-సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి...

కల్వకుర్తి, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా టైగర్ క్యాపిటల్‌లో 110కుపైగా ఉద్యోగ ఖాళీలు ఉన్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. రిలేషన్‌షిప్ మేనేజర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలకు 2025, 2026, 2027 బ్యాచ్‌లకు చెందిన బి.ఎ,బి.ఎస్సీ,బి. టెక్,(10ం2ం3) విద్యార్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి యాక్టివ్ బ్యాక్‌లాగ్స్ ఉండకూడదని సూచించారు. రిలేషన్‌షిప్ మేనేజర్‌గా ఎంపికైన వారికి సంవత్సరానికి రూ. 2,82,000 సి.టి.సి. తో పాటు కన్వేయన్స్, ఇన్సెంటివ్స్, ఇతర ప్రయోజనాలు అందనున్నట్లు తెలిపారు. హైదరాబాద్, ఎల్‌బీనగర్, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు.ఎంపికైన అభ్యర్థులు ఓపెన్ మార్కెట్, ఇతర మార్గాల ద్వారా లీడ్స్ సేకరించడం, వాటిని కస్టమర్లుగా మార్చడం, నిర్దేశిత సేల్స్ టార్గెట్లను సాధించడం, డిస్బర్స్‌మెంట్ వరకు కస్టమర్ జర్నీని నిర్వహించడం వంటి బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే క్రెడిట్, లీగల్, టెక్నికల్ బృందాలతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుందన్నారు.అక్టోబర్ 5, 2026 దరఖాస్తులకు చివరి తేదీగా పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియలో ఒకే రౌండ్ ఇంటర్వ్యూ నిర్వహించి స్పాట్ ఆఫర్ అందించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అప్లై చేయడానికి: "ఎస్త్రవతీ ఝుజూఝ్రీ అధికారిక వెబ్‌సైట్" (https://reference-url-citation.invalid/0) సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కోరారు.

## హార్వెస్టింగ్ పాండ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,సెప్టెంబర్ 24, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి మండలం మీశన్‌పల్లి గ్రామంలో నిర్మించిన హార్వెస్టింగ్ పాండ్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా హార్వెస్టింగ్ పాండ్ నిర్మాణం, నీటి నిల్వ సామర్థ్యం, అక్కడ ఏర్పాటు చేసిన సౌకర్యాలు, పాండ్ వినియోగం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నీటి సంరక్షణకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. పాండ్ వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉందా అని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో పనిచేసే వారికి అవసరమైన తాగునీరు, ఇతర మౌలిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపునకు, వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడేలా హార్వెస్టింగ్ పాండ్‌లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీటి సంరక్షణకు చేపడుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రోడ్డ ప్రభాకర్, డీఆర్‌డీఓ దామోదర్, ఎంపీడీవో తహీరా బేగమ్, తహసీల్దార్ ప్రేమ్, మండల స్పెషల్ ఆఫీసర్ నరసయ్య, సర్పంచ్ ఉప సర్పంచ్ ఏపీవో తదితర అధికారులు పాల్గొన్నారు.

# కొమురవెల్లిలో అమ్మ దేవత శిల్పం

నంగునూరు, సెప్టెంబర్ 24,(తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని మల్లన్నగుట్టల వద్ద గుండ్రటి ఆంత్రోపోమార్ఫిక్ రాయిని గుర్తించినట్లు నంగునూరుకు చెందిన ఔత్సాహిక చరిత్ర కారుడు, కొత్త తెలంగాణ చరిత్ర బృందం పరిశోధకుడు కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చిన్నని గుండ్రని రాయికి పై భాగంలో చుట్టు చెక్కిన గంటుగీత ఉంది. అది గీత పైభాగం తలభాగం, కిందివైపు శరీరభాగంగా భావించి గీయబడింది. ఇది ఒక అమ్మదేవత తొలినాళ్ళ శిల్పం, ప్రాచీన కాలంలో స్థానిక తెగల ప్రజలు తమను రక్షించే మాతృదేవత లేదా అమ్మదేవతగా భావించి ఇటువంటి శిలలను పూజించే వారని చెప్పారు. ఇలాంటి గంటు గీతలతో అడుగు ఎత్తున్న దీర్ఘ చతురస్రాకారపు రాతికడ్డి ఒకటి పుల్లూరు మెగాలిథిక్ సమాధుల తవ్వకాలలో పురావస్తు శాఖ వారికి లభించింది. దానిపైన ఉన్న గీతలను బట్టి ఆ శిల అమ్మదేవతగా, ఆ సమాధిలో లభించిన వ్యక్తి అస్థిపంజరం అమ్మదేవత పూజారిగా కొత్త తెలంగాణ చరిత్ర బృందం అధ్యక్షుడు శ్రీరామోజు హరగోపాల్ చెప్పారు. అది మొత్తం తెలంగాణలో మొదటిసారి దొరికిన అమ్మ దేవత రూపం. కొమురవెల్లిలో దొరికిన ఈ శిల అంతకంటె సైజులో చిన్నది. కాని అమ్మ దేవత రూపమే. ఇది కూడా బృహత్ శిల యుగానికి చెందినదే అని చెప్పవచ్చు, చాలా అరుదుగా దొరికే ఇలాంటి వాటిపైన పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉంది. మామూలుగా పసుపును ముద్దగా చేసి, దానికి కుంకుమ అద్ది దానిని దేవత రూపంగా పూజించే సంప్రదాయం తెలంగాణాలో ఉంది. అలానే చిన్న, చిన్న గుండ్రని రాళ్ళను లింగాలుగా భావించి పూజించే ఆచారం గొల్లకురుమల సంస్కృతిలో భాగంగా ఉంది. కొమురవెల్లి ప్రాంతంలో ఒకప్పుడు ఆరాధించిన అమ్మ దేవత శిల్పం అని నిర్ధారించ వచ్చని శ్రీనివాస్ తెలిపారు.

# పోషకాహారంతోనే చిన్నారుల ఆరోగ్య అభివృద్ధి

నంగునూరు, సెప్టెంబర్ 24(తెలంగాణ పత్రిక):





చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని ఐసీడీఎస్ అధికారులు సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం పోషణ మాసం,"ప్రారంభ బాల్య సంరక్షణ విద్య(ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే -ఈసీసీఈడే) దినోత్సవాన్ని నిర్వహించారు. నంగునూరు 1వ అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఏసీడీపీఓ హరిత, అంగన్వాడీ టీచర్ తోట పద్మ ఆధ్వర్యంలో పోషణ మాసం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అందుబాటులో లభించే ఆకుకూరలు, కూరగాయలను నిత్య ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ప్రోటీన్లు సమృద్ధిగా ఉండే పప్పు దినుసులు, చిరుధాన్యాలు (మిల్లెట్స్) తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందించే బాలామృతంతో వివిధ రకాల పోషకాహార వంటకాలను తయారు చేసి పిల్లలకు అందించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోషకాహార ప్రదర్శన నిర్వహించడంతో పాటు పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. నంగునూరు మండల కేంద్రంలోని పూర్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ-4, 6 కేంద్రాల్లో ఈసీసీఈ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల సంరక్షణ, ప్రాథమిక విద్య, ఆరోగ్యం, పోషణతో పాటు శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ వికాసంపై అవగాహన కల్పించారు. చిన్నారులతో ఆటలు, పాటలు, కథలు, వివిధ అభ్యాస కార్యక్రమాలు నిర్వహించి వారిలో సృజనాత్మకత, ఆసక్తిని పెంపొందించారు. బాల్యదశలో అందించే సంరక్షణ, విద్య పిల్లల భవిష్యత్‌కు ఎంతో కీలకమని అంగన్వాడీ టీచర్లు సుద్దాల లక్ష్మి, రాజమల్లవ్వ తెలిపారు. వయస్సుకు తగిన పౌష్టికాహారం అందించడంతో పాటు పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యంపై చిన్ననాటి నుంచే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల అభివృద్ధిని ఎప్పటికప్పుడు గమనిస్తూ వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే చిన్నారుల్లో మంచి అభ్యాస నైపుణ్యాలు, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఏసీడీపీఓ హరిత, సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్లు తోట పద్మ, సుద్దాల లక్ష్మి, రాజమల్లవ్వ, ఆయా లక్ష్మి, తల్లులు, ఆశా కార్యకర్తలు, చిన్నారులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# చెన్నూరులో హోరాహోరీగా రగ్బీ పోటీలు

-విజేతలుగా నిలిచిన క్రీడాకారులు

పాలకుర్తి,సెప్టెంబర్ 24(తెలంగాణ పత్రిక):





జనగామ జిల్లా స్థాయి అస్మిత రగ్బీ టోర్నమెంట్స్ పాలకుర్తి మండలంలోని చెన్నూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించారు.15 సంవత్సరాల బాలికల విభాగంలో 12 జట్లు, 18 సంవత్సరాల బాలికల విభాగంలో 8 జట్లు పాల్గొన్నాయి. క్రీడాకారులు హోరాహోరీగా పోటీపడి తమ ప్రతిభను చాటుకున్నారు. 15 సంవత్సరాల బాలికల విభాగం ప్రథమ బహుమతి మహాత్మ జ్యోతిరావు పూలే రఘునాథ్‌పల్లి,ద్వితీయ బహుమతి కస్తూర్బా గాంధీ విద్యాలయం పాలకుర్తి, తృతీయ బహుమతి మహర్షి విద్యా మందిర్ చెన్నూరు, 18 సంవత్సరాల బాలికల విభాగం ప్రథమ బహుమతి కస్తూర్బా గాంధీ విద్యాలయం పాలకుర్తి,ద్వితీయ బహుమతి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్,గూడూరు,తృతీయ బహుమతి మహాత్మ జ్యోతిరావు పూలే రఘు నాథ్‌పల్లి గెలుపొందిన క్రీడాకారులకు జనగామ జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు దొంతమల్ల గణేష్ తెలంగాణ రాష్ట్ర రగ్బీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శేషు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండ రవి, ఉపాధ్యక్షులు మామిండ్ల సోమల్లు,ప్రధాన కార్యదర్శి బాలబోయినసందీప్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ రావుల కుమారస్వామి సంయుక్త కార్యదర్శులు జోడు సంతోష్ మాచర్ల సుష్మిత, కోశాధికారి బాలబోయిన నరేష్ కొంతం కుమార్, పెంతల శరత్, ఉలెంగల మాధవి, ఐలపాక గీత, బెల్లంకొండ సాయికుమార్, మొగలగాని నరేష్, జోగు వెంకన్న, నోముల శ్రీకాంత్, చిట్యాల రఘు, ఎలిగేటి సోమన్న, అరకల సతీష్, జిట్టబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీమాతో కుటుంబానికి భరోసా

ముధోల్:24సెప్టెంబర్(తెలంగాణ పత్రిక) :



బీమాతో కుటుంబానికి ఎంతో భరోసాగా ఉంటుందని పీఏసీఎస్ చైర్మన్ సాయిరాం అన్నారు. మండలంలోని ముద్గల్ గ్రామానికి చెందిన రైతు మహిపాల్ ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందాడు. గతంలో పిఏసిఎస్ కార్యాలయంలో భీమా ను చేసుకున్నాడు. దీంతో గురువారం నామినైన భార్య అక్షయ కు రూ.2 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పంట రుణాలలో పీఏసీఎస్ కార్యాలయంలో ఎన్ఐసి బీమా కింద రూ.803 గతంలో చేసుకోవడం జరిగింద న్నారు. దీంతో కుటుంబీకులకు చెక్కులను అందజే యడం జరిగిందని పేర్కొన్నారు. బీమా తప్పనిసరిగా చేసుకున్నట్లయితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రతి రైతు బీమాను తప్పనిసరిగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ పటేల్, మహేష్, సీఈఓ భూమయ్య , భూషణ్ తోపాటు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను మోసం చేస్తే సహించం

**-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 24**

ఆంధ్ర పెత్తందారి పాలకుల వ్యవస్థ నుండి తెలంగాణను విముక్తి చేసేందుకు పోరాటం చేసిన ఎంతో మంది తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తామని, వారి త్యాగానికి ప్రతి రూపకంగా హక్కులను కాపాడుతామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల పట్ల చిన్నచూపు చూస్తుందని, తెలంగాణ ఉద్యమకారులకు మోసం చేయాలని చూస్తే ఎంత మాత్రం సహించి ఊరుకోబమని, తెలంగాణ ఉద్యమకారుల హక్కులను కాపాడేందుకే చలో యాదగిరిగుట్ట కార్యక్రమాన్ని చేపట్టినట్లు, ఈ కార్యక్రమానికి మండలంలోని మలిదశ తెలంగాణ ఉద్యమకారులంతా భారీగా తరలిరావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి పిలుపుని




చ్చారు. గురువారం ఆయన మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సంఘం నాయకులతో కలిసి ఆయన ఈ నెల 27న ఆదివారం యాదగిరిగుట్ట సన్నిధిలోని శ్రీ లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రాంగణంలో జరపతలపెట్టిన చలో యాదగిరిగుట్ట వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన తెలంగాణ వీరయోధులకు ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. మలిదశ ఉద్యమంలో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని ఎంతోమంది యువకులు, విద్యార్థులు, రైతులు, కార్మికులు, కర్షకులు, సకల జనులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చా రన్నారు. వారు చేసిన పోరాట పటిమను గుర్తించి.. ప్రతి ఉద్యమకారుడికి ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలతో పాటు, ఉద్యమ కాలంలో వారిపై నమోదైన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించని ప్రభుత్వాల మనుగడ ప్రశ్నార్ధకమని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సంఘం నాయకులు బత్తిని శ్రీహరి గౌడ్, గాలి చంద్రమౌళి, తిప్పి రెడ్డి కృష్ణారెడ్డి, గుర్రపు అన్నారెడ్డి, గుడిమల్ల రమేష్, ఉడుత మల్లయ్య, కుమ్మరి సారయ్య, మంగళపల్లి శ్రీనివాస్, పావురాల రాజయ్య, బండారి బిక్షపతి, క్యాతరాజు రమేష్, కమలాకర్, కుమార్ యాదవ్, పడిదల నర్సింగారావు, మోరే కుమార్, కుమ్మరి సమ్మయ్య, జంగే చందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సేవా పథక దినోత్సవ సంబరాలు

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్ అధ్యక్షతన కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పాక ధర్మపురి ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది మొదట కళాశాల ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలను కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం విద్యార్థులు కలిసి పారలను తొలగించి శుభ్రం చేశారు అనంతరం మండల కేంద్రంలో ఉన్న ' మా 'అనాధ వృద్ధాశ్రమం కు వెళ్లి వృద్ధులకు అరటి పండ్లు




బిస్కెట్ ప్యాకెట్లు అధ్యాపకులు విద్యార్థుల చేత పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమంలో కళాశాల ఐక్యుయేషన్ కోఆర్డినేటర్ డాక్టర్. వై. ఆంజనేయులు టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. శ్రావణ్, స్కాలర్షిప్ కోఆరి



నేటర్ డాక్టర్. ఎన్. ఆదివిష్ణువు, డబ్ల్యూఈసి కోఆర్డినేటర్ వి. వాణి, డాక్టర్ కె.వి. బిక్షమయ్య,మనోహర్, శ్రీనివాస్, సూచరణ్, కృష్ణ ప్రసాద్, మహేష్, శంకర్ ,ఆఖల్య తోపాటు అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఎడతెరిపి వర్షాలు, సహాయక చర్యలు చేపట్టిన దమ్మపేట పంచాయతీ

**-ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు**

**దమ్మపేట, సెప్టెంబర్ 24, తెలంగాణ పత్రిక**

అర్నాబ్ తుఫాన్ కారణంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజా జీవితానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో సహాయ చర్యలు చేపట్టాలి అని సర్పంచ్ రమాదేవి ఆదేశాలతో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు గురువారం ఉదయం జేసీబీ సహాయంతో రోడ్డు పై పడిన చెట్లను, కాల్వల్లో అడ్డుపడ్డ చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను పూడికతీత పనులు చేపట్టి తొలగించి ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లా



డుతూ వర్షపు నీరు నిల్వకుండా చేస్తూ, ప్రజల భద్రత, సౌకర్యానికి ప్రాధాన్యతనిస్తూ డ్రెయినేజీ వ్యవస్థ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాము అన్నారు. గ్రామ ప్రజలు వర్షాలకు ఎక్కడైనా చెట్లు కానీ, కరెంటు స్తంభాలు గాని పడితే వెంటనే 917732 4267, 9959133861 మొబైల్ నెంబర్లకు తెలియచేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు



సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, గ్రామస్తులు పగడాల రాంబాబు, దారా ప్రసాద్, మిటపల్లి సురేష్, గట్ల నాగరాజు, ఎనుములేటి దేవయ్య, చిన్నశెట్టి ముక్తేశ్వరరావు, పటాన్ యాకూబ్ ఖాన్, ముక్కు మనోజ్ కుమార్, పంచాయతీ సిబ్బంది మహాదేవ సాయి, కొప్పర్తి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ప్రజా సమస్యలపై పోరాడుదాం రండి

**-తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శివరాజ్**

**కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**

ఉత్తర తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శివరాజ్ అన్నారు ఈ రోజు కరీంనగర్ పట్నంలోని తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర కార్యాల యంలో ఉత్తర తెలంగాణ ముఖ్య కార్యకర్త సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కుతాటి శివరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడిచిన ఉత్తర తెలంగాణలో నిరుపేదలు నిరుద్యోగులు, విద్యార్థులు మహిళలు అనేక సమస్యలను ఎదుర్కొంటూ ఉన్నారని అన్నారు. ఉత్తర తెలంగాణలో నిరుద్యోగం పేదరికం




పెరుగుతుంద ని యువతకు తగిన ఉపాధి అవకాశాలు అందరం లేదని ఆవేదన వ్యక్తం చేశారు మహిళలపై దాడులు అత్యాచారాలు జరుగుతున్న నేపథ్యంలో వారి భద్రతపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉత్తర తెలంగాణ ప్రజలు కీలక పాత్ర పోషించాలని వారి త్యాగాలు పోరాటాలను గుర్తించి ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఉత్తర తెలంగాణలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరారు ఉత్తర తెలంగాణ ముఖ్య కార్యకర్తల సదస్సుకు హాజరైన పార్టీ కార్యకర్తలు నాయకులు వివిధ సంఘాల నాయకులు ప్రజలకు తెలంగాణ జనతా పార్టీ తరఫున శివరాజ్ కృతజ్ఞతలు తెలిపారు ఈ సదస్సులో పాల్గొన్నవారు తెలంగాణ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కాశ్పాక అజయ్ వరంగల్ జిల్లా ఇన్చార్జి ఎం అశోక్ రెడ్డి హ్యూమన్ రైట్స్ మొగిలి సతీష్ మానుపాటి రవి జిల్లా ఉపాధ్యక్షుడు బెజ్జంకి అందయ్య కే శ్రీనివాస్ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా నెట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు



**తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 24**

కరీంనగర్, సెప్టెంబర్ 24: జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన జిల్లా స్థాయి సబ్‌జూనియర్స్, జూనియర్స్ నెట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక పోటీలు కరీంనగర్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హఫ్సా తెలిపారు.దజిల్లాలోని ఆసక్తిగల బాలురు, బాలికలు ఈ ఎంపిక పోటీలకు అర్హత ధృవపత్రాలతో ఉదయం 9 గంటలకు అంబేద్కర్ స్టేడియంలో హాజరు కావాలని ఆమె కోరారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 90008 16001, 62817 74073 నంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# ఇళ్ల నిర్మాణం చేపట్టాలి



**తానూర్:24సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రంలోని ఆయా గ్రామాల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గురువారం ఇళ్ల మంజూరు పత్రాలను ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ,ఎంపీడీవో శ్రీధర్, మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజూరు పత్రాలు పొందినవారు త్వరితగతిన ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. సర్పంచులు, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి

**తానూర్:24సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**




అధికారులు పాలకు లు సమన్వయంతో ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ప్రత్యేక అధికారి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో తానూర్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తాగునీరు పరిశుద్ధం వైద్యం రహదారులు విద్యుత్ వ్యవసాయం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందాలని అన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా పరిరక్షించాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా సభ్యులు గ్రామ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ ,ఎంపీఓ అమీర్ ఖాన్,ఎంఈవో నరేందర్, ఆయా శాఖ అధికారులు, గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# చీకట్లో రహదారులు.. ఇక ఉపేక్షించం

**-సెంట్రల్ లైటింగ్‌పై నిర్లక్ష్యం వీడాలి**

**-యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలి: ఎమ్మెల్యే కూనంనేని**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక):**

నియోజకవర్గ పరిధిలోని ప్రధాన రహదారులపై సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను తక్షణమే పునరుద్ధరించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. సెంట్రల్ లైటింగ్ నిర్వహణ, ప్రస్తుత పరిస్థితిపై బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారుల డివైడర్లపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైట్లు పనిచేయకపోవడంతో రాత్రివేళల్లో ప్రధాన రహదారులు అంధకారంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చీకటి కారణంగా వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నప్పటికీ సమస్య పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని సహించేది లేదని కూనంనేని స్పష్టం చేశారు. సెంట్రల్ లైట్లు ఎక్కడెక్కడ పనిచేయడం లేదో క్షేత్రస్థాయిలో గుర్తించి, వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. రహదారులపై చీకట్లు తొలగించి ప్రజలకు సురక్షితమైన ప్రయాణ వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి, నిర్దేశిత గడువులోగా సమస్యను పూర్తిగా పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. రహదారులపై వెలుగులు నింపడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని ఆదేశించారు. పలువురు అధికారులు పాల్గొనగా..దసమీక్షా సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, డీపీవో అనూష, ఎంపీడీవోలు సుభాషిణి, సుస్మితతో పాటు



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, విద్యుత్ శాఖ, మండల ప్రజాపరిషత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. మాట్లను మరింత పత్రికా శైలిలో పదును పెట్టండి సమావేశ నిర్ణయాలను స్పష్టంగా క్రమబద్ధీకరించండిప్రజలకు సంబంధించిన ప్రభావాన్ని మరింత స్పష్టంగా వివరించండి

## మెట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా గజ్జి రాజ్ కుమార్ యాదవ్ ఎన్నిక.



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 24




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మెట్టుపల్లి గ్రామానికి చెందిన గజ్జి రాజ్ కుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నిక య్యారు, గ్రామ శాఖ అధ్యక్షుడు పదవి కోసం ఇద్దరు పోటీ పడగా గజ్జి రాజ్ కుమార్ యాదవ్ కు అత్యధిక నాయకుల కార్యకర్తల ఓట్ల మద్దతు లభించడంతో.. రాజ్ కుమార్ యాదవ్ ఎంపిక అయ్యారు . ఎన్నిక పరిశీలకులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకు లు తక్కల్లపల్లి రాజు,మొగుళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి రఫీ మరియు మండల నాయకుల ఆధ్వర్యంలో ఎంపిక నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్జి రాజ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తనకు మద్దతు తెలిపిన గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కు నాయకులకు గ్రామస్తులకు మండల జిల్లా అధ్యక్షుల కు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు . అలాగే నా పై నమ్మకం తో గెలిపిచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల గౌరవం పెంచేలా నమ్మకం తో పని చేస్తానని పార్టీకి మరియు గ్రామ అభివృద్ధికి తొడ్పాడుతాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు, కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షులు, ఎండి రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడ్రా విజేతలకు అవార్డులు అందజేసిన ఆడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 24



జగిత్యాల పట్టణంలోని వాణినగ ర్‌లో సనాతన ధర్మ వెల్ఫేర్ సొసైటీ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ కూపన్ డ్రా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరై లక్కీ కూపన్ విజేతలకు అవార్డులు, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నిర్వహించిన లడ్డూ వేలంపాటలో లడ్డూను 71,116కు వడ్లకొండ చంద్రకళ, మణిదీప్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా లడ్డూ వేలంలో విజేతలుగా నిలిచిన చంద్రకళ, మణిదీప్‌ను మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అభినందించారు.ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ యువత సనాతన ధర్మం, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు. సమాజంలో ఐక్యత, సేవా భావాన్ని పెం పొందించే కార్యక్రమాలను నిర్వహించడం మంచి పరిణామమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ దినేష్ కుమార్, కానిస్టేబుల్ రాజేందర్, సనాతన ధర్మ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మేడిశెట్టి నవీన్ కుమార్, కొప్పుల కృష్ణ, మంచాల శ్రవణ్, ఉప్పుగళ్ల విక్రం, ఉప్పుగళ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ



రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గ డివిజన్ ప్రతినిధి తెలంగాణ పత్రిక.

తలకొండపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు నీలకంఠ పాండు గారి జన్మదిన వేడుకలను పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి కేకు ను కోసి ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ వాతావరణంలో శోభాయాత్ర నిర్వహించాలి

-భోసి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

తానూర్:24సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)





మండలంలోని భోసి గ్రామాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. గురువారం భోసి గ్రామంలోని వరసిద్ధి కర్ర వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 63 ఏళ్లుగా గ్రామంలో ఓకే గణనాథుడి ప్రతిష్టించడం ప్రశంసనీయమని అన్నారు. ఐక్యతకు ప్రతీకగా బాలగంగాధర్ తిలక్ ప్రారంభించిన గణపతి ఉత్సవాన్ని భోసి గ్రామస్తులు అదే ఆత్మలో కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. గణేష్ ఆలయ కమిటీ, గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఆయన వెంట బైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ఆలయ కమిటీ అధ్యక్షులు ఉత్తం భలే రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు బాలాజీ, గ్రామ సర్పంచ్ పసుల సాగర్ బాయ్ నాగనాథ్, ఉప సర్పంచ్ లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భోసి వినాయకుడి చెంత.. భక్తజన సందడి







-దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

-నేడు కర్ర వినాయకునికి నిమజ్జనం

తానూర్:24సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని భోసి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి గ్రామం లో శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకు న్నారు. చివరి రోజు ఆలయంలో నిర్వహించిన హోమంలో దంపతులు పాల్గొన్నారు. 11 రోజులుగా కొనసాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాలు సంస్కృతిక కార్యక్రమాలు భజనలు నిర్వహించారు. తెలంగాణ, మహారాష్ట్ర పరిసరా గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో సందడిగా మారింది వినాయకుని నిమజ్జనోత్సవం శు క్రవారం నిర్వహిస్తున్నట్లు గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బాలే రావ్ ఉత్తం, గ్రామ కమిటీ అధ్యక్షులు బాలాజీ, తెలిపారు. మధ్యాహ్నం ప్రత్యేక పూజలు హారతి నిర్వహించి అన్నా దానం అనంతరం గ్రామంలో శోభయాత్ర ఉంటుందని వివరించారు.

## అంకంపాలెం గిరిజన బాలికల కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం









TRIBAL WELFARE RESIDENTIAL EDUCATIONAL INSTITUTIONS
TGTWRJC (G) ANKAMPALEM
Dammapeta Mandal, Bhadradri Kothagudem District

ప్రవేశ ప్రకటన

ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం.

గురుకులం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, అంకంపాలెం లో గల TGTWRJC (G) Ankampalem కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గిరిజన విద్యార్థినులకు ఇంటర్ మొదటి సంవత్సరం (I year) లో ప్రవేశాలు నిమిత్తం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము.

అర్హత కలిగిన గిరిజన విద్యార్థినులు నిర్ణీత గడువులోపు దరఖాస్తు చేసుకోవలసినదిగా కోరుచున్నాము.

దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 26వ తేదీ వరకు

ఖాళీలు వివరాలు

| గ్రూప్ | ఖాళీలు |
|---|---|
| M.P.C | 3 |
| C.E.C | 7 |
| H.E.C | 7 |

గమనిక : దరఖాస్తు చేసిన విద్యార్థినులు అవసరమైన అన్ని ధ్రువపత్రాలతో సమయానికి కళాశాలలో హాజరు కావలసినదిగా తెలియజేయబడుతుంది.

Sd/-
ప్రిన్సిపాల్
TGTWRJC (G) Ankampalem

దమ్మపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24

అంకంపాలెం (దమ్మపేట): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, అంకంపాలెం గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు అర్హులైన గిరిజన విద్యార్థినుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

**మిగిలి ఉన్న సీట్ల వివరాలు:**

**గణిత శాస్త్ర విభాగం (MPC): 03 సీట్లు**

**వాణిజ్య శాస్త్ర విభాగం (CEC): 07 సీట్లు**

**సామాజిక శాస్త్ర విభాగం (HEC): 07 సీట్లు**

**ముఖ్యమైన తేదీలు:**

దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం: 24 సెప్టెంబరు 2026, చివరి తేదీ: 26 సెప్టెంబరు 2026

అర్హత కలిగిన గిరిజన విద్యార్థినులు నిర్ణీత గడువులోగా తమ ఆవశ్యక ధ్రువీకరణ పత్రాలతో కళాశాలకు వచ్చి దరఖాస్తు సమర్పించవలెను. పూర్తి వివరాలకు కళాశాల ఆచార్యులు (ప్రిన్సిపల్) షేక్ భీజాంబీని 9490957285 చరవాణి సంఖ్యలో సంప్రదించవచ్చు.

## గణనాథ .. నమోస్తుతే





-అట్టహసంగా అన్నప్రసాద వితరణ

పాపన్నపేట, సెప్టెంబర్ 24:(తెలంగాణ పత్రిక):

మండల కేంద్రం పాపన్నపేటలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుడి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. పాత పోస్ట్ ఆఫీస్ సమీపన ప్రత్యేకంగా తీర్చిదిద్దిన మండపంలో కొలువు దీరిన గణపయ్యకు అర్చకులు విశేష పూజలు చేశారు. గురువారం దాత శ్రీరాం సురేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. చిన్నారులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఇరుముడి సినిమా ను ఎల్ఈడి తెరపై ప్రదర్శించారు. యూత్ సభ్యులు.. శ్రీకాంత్, దుర్గేష్, యాదగిరి, అంబాజీ, శివగౌడ్,నవీన్,శ్రీను,దశరథ్,క్రిష్ణ,బేతయ్య తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయండి..
# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు

-ఈనెల 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్లకు రాక
-సీఎం జిల్లాకు రావడం జిల్లా ప్రజల అదృష్టం
-శ్రీగాదలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24

ఈనెల 30న సిరిసిల్ల బైపాస్ గ్రౌండ్ లో జరిగే సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివెళ్లి జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు ప్రజలకు పిలుపునిచ్చారు మండలంలోని శ్రీగాథ గ్రామంలో గురువారం రోజున జూరుకంటి కరుణకు 60 వేయిలు, బందెల బాల లక్ష్మి కీ 41 వేయిలు ,వేముల రమేష్ గౌడ్ కు 20 వేయిలు ,మొత్తం లక్షా ఇరవై ఒక వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముగ్గురు లబ్ధిదారులకు పంపిణీ చేసారు,అనంతరం పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట ఒక వరం అని నిరుపేదలు అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు,అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ప్రభుత్వ,ప్రైవేట్ చిన్న ,పెద్ద అన్ని రకాల హాస్పిటల్ లలో పది లక్షల రూపాయల తో



అమలు చేస్తున్నారని దీనిని ప్రజలు గమనించాలని పర్శ హన్మాండ్లు అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,ఇందిరమ్మ ఇండ్లు సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ వంటి పథకాలను నెరవేర్చడం జరిగిందని తెలిపారు,ఈనెల 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల జిల్లాకు రావడం జిల్లా ప్రజల అదృష్టమని పర్శ హన్మాండ్లు అన్నారు, జిల్లాలో పెండింగ్ సమస్యలు పరిష్కారంకు నోచుకుంటాయని ఆయన పేర్కొన్నారు, ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బందెల రాజు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేముల శ్రీనివాస్ గౌడ్,తొండ్ల దేవే



ంద్ర నర్సింలు,నాయకులు పర్శ శ్రీనివాస్,తొండ్ల ప్రసాద్,వేముల రమేష్ గౌడ్,వేముల గంగా గౌడ్, ఏవన్ తదితరులు పాల్గొన్నారు.

# నవయువ సేవ సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



పాపన్నపేట, సెప్టెంబర్ 24:(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన పాపన్నపేటలో నవయువ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ (అన్నదానం) కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, విజయవంతంగా జరిగింది. స్థానిక ఆలయ ప్రాంగణంలో/ముఖ్య కూడలిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా నవయువ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. సమాజంలో ఆకలితో ఉన్న వారికి కడుపు నింపడం కంటే మించిన దైవకార్యం లేదని, "మానవ సేవే మాధవ సేవ" అనే నినాదంతో తాము ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కేవలం పండుగలు, ఉత్సవాల సమయాల్లోనే కాకుండా



భవిష్యత్తులో కూడా మరిన్ని సామాజిక, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈ అన్నప్రసాద వితరణలో వందలాది మంది భక్తులు, స్థానికులు, బాటసారులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. వచ్చిన వారందరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంఘం సభ్యులు స్వయంగా దగ్గరుండి వడ్డన కార్యక్రమాలను పర్యవేక్షించారు. క్రమశిక్షణతో కూడిన ఏర్పాట్లు చేయడం పట్ల స్థానిక ప్రజలు, పెద్దలు నవయువ సేవా సంఘం యువకులను మరియు నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో , ఆంజనేయులు, విక్రమ్ రాజు, సురేందర్ సింగ్, కృష్ణ, రాజ్ కుమార్, శ్రీనివాస్, రాజేష్, శివశంకర్, పృథ్వీరాజు యువకులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# గుర్వాయిగూడెంలో టర్నడో తుపాను బీభత్సం







-టర్నడో తుపాను ధాటికి నేలకొరిగిన చెట్లు..
ధ్వంసమైన పంట తోటలు
-మామిడి, జీడి, పామాయిల్, పత్తి పంటలకు తీవ్ర నష్టం
- రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి

తెలంగాణ పత్రిక దమ్మపేట, సెప్టెంబర్ 24

దమ్మపేట మండలం జగ్గారం పంచాయతీ పరిధిలోని గుర్వాయిగూడెం గ్రామంలో టర్నడో తుపాను బీభత్సం సృష్టించింది. అకస్మాత్తుగా వీచిన బలమైన గాలులతో గ్రామ పరిసరాల్లోని పంట తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. టర్నడో తుపాను ధాటికి పలు చెట్లు వేర్లతో సహా నేలకొరిగాయి. పంట తోటలకు భారీ నష్టం మామిడి, జీడి, పామాయిల్ తోటలతో పాటు పత్తి పంటకు కూడా నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. గాలుల తీవ్రతకు చెట్ల కొమ్మలు విరిగిపడటంతో పాటు పలుచోట్ల భారీ వృక్షాలు నేలమట్టమయ్యాయి. కష్టపడి పెంచిన తోటలు నేలమట్టం ఏళ్ల తరబడి కష్టపడి పెంచుకున్న పంట తోటలు టర్నడో తుపాను ధాటికి దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యం కారణంగా నష్టం జరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట నష్టం అంచనా వేయాలి అధికారులు వెంటనే గుర్వాయిగూడెం గ్రామాన్ని సందర్శించి టర్నడో తుపాను వల్ల జరిగిన పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్రంగా అంచనా వేయాలని రైతులు కోరుతున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

కల్వకుర్తి నియోజకవర్గం డివిజన్ ప్రతినిధి. తెలంగాణ పత్రిక.

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత వెల్దండ మండలం పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన బూత్కూరి పెద్ద లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు గ్రామ బి ఆర్ ఎస్ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి 3000 ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నీరాటి రాములు మాజీ ఉప సర్పంచ్ రామస్వామి కొప్పు మధు సత్యనారాయణ కొప్పు రాములు రామచంద్రయ్య కే జగన్ తదితరులు పాల్గొన్నారు



## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ



కల్వకుర్తి నియోజకవర్గం డివిజన్ ప్రతినిధి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24

ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఆర్థిక సాయం అందజేశారు వెల్దండ మండలానికి చెందిన చెందిన సరిత ఎంబీబీఎస్ లో సీటు సాధించిన సందర్భంగా ఖర్చుల నిమిత్తం ఇబ్బందులు పడుతున్న విద్యార్థికి ఉప్పల వెంకటేష్ అన్నగారికి గ్రామస్తులు తెలిపిన వెంటనే ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి తండ్రి గుద్దేటి శేఖర్ పూరి రమేష్ కానుగుల జోగయ్య చాలీ చీమల నిరంజన్ జంగిలి ఆనంద్ శివ వంశి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో తండ్రి బాటలో తనయుడు

-క్లిష్ట పరిస్థితిలో ఉన్న రోగికి అండగా మల్లుగారి సాయిజ్ఞాన్
-15వసారి రక్తదానం
-కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24



రక్తం అవసరమని తెలిసిన వెంటనే స్పందించి, అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి క్లిష్ట పరిస్థితిలో ఉన్న రోగికి అండగా నిలిచారు గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మల్లుగారి సాయిజ్ఞాన్ మండలం లోని కోలమద్ది గ్రామానికి చెందిన ఎడబోయిన నారాయణ (ఆర్ఎంపీ) జాండీస్ వ్యాధితో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. డయాలసిస్ కోసం రక్తం అవసరం కావడంతో కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు సామాజిక మాధ్యమాల ద్వారా రక్తదాతల కోసం విజ్ఞప్తి చేశారు. ఈ విషయం తెలుసుకున్న రెడ్‌క్రాస్ సభ్యుడు మల్లుగారి సాయిజ్ఞాన్ వెంటనే స్పందించి నిమ్స్ ఆస్పత్రికి చేరుకుని రక్తదానం చేశారు ఇది ఆయనకు 15వసారి రక్తదానం అని తెలిపారు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే తండ్రి మల్లుగారి నర్సాగౌడ్ కుమారుడైన సాయిజ్ఞాన్ కూడా తండ్రి బాటలో నడుస్తూ ఆపత్కాలంలో స్పందించి రక్తదానం చేయడం పట్ల నారాయణ కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులు, పలువురు అభినందిస్తున్నారు.

## డిసిసి అధ్యక్షులను సన్మానించిన పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్



రేగోడు, తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24:

సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన చంద్రశేఖర్ రెడ్డిని గురువారం పీసిసి సభ్యులు రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మున్నూరు కిషన్ డిసిసి అధ్యక్షులను కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల, జిల్లా స్థాయిలో చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంతో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్



# నేడు దీన్ దాయల్ జయంతి అట్టడుగు వర్గాలకు ప్రతి ఫలలు దక్కాలి

**-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**

**కామారెడ్డి సెప్టెంబర్ 24(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



పండిట్ దీన్ దాయల్ఉపాధ్యా యఏకాత్మ మానవతావాద దా ర్శనికుడు?భారతీయ రాజకీయ చింతనలో, సామాజిక తత్వ శాస్త్రంలో తనదైన చెరగని ముద్ర వేసిన మహనీయుడు పండిట్ దీన్ దాయల్ ఉపా ధ్యాయ. ప్రఖ్యాతి గాంచిన రాజకీయ నాయకుడిగానే కాకుండా గొప్ప తత్వవేత్తగా, రచయితగా, పాత్రికేయుడిగా, సంఘ సంస్కర్తగా ఆయన భా రత దేశానికి అందించిన సేవ లు అసమానమైనవి. ?తొలిజీవి తం మరియు విద్యదీన్ దాయ ల్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబ ర్ 25న ఉత్తరప్రదేశ్లోనిమథు ర జిల్లా నగ్లా చంద్రభాన్ ప్రస్తు తం దీన్ దాయల్ ధామ్ గ్రా మంలోజన్మించారు.చిన్నతనం లోనే తల్లిదండ్రులనుకోల్పోయి నప్పటికీ, అధిగమించరాని పట్టుదలతో విద్యాభ్యాసాన్ని కొనసాగించారు.విద్యాభ్యాసం లో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించా రు. కాలేజీ రోజుల్లోనే రాష్ట్రీ య స్వయంసేవక్ సంఘ్ ప్రభా వంతోప్రజాసేవవైపుఆకర్షితుల య్యారు.?దీన్ దాయల్ గారు కేవలం రాజకీయాన్నే కాకుం డా, సిద్ధాంత ప్రచారానికి ప త్రికారంగాన్ని శక్తివంతమైన సాధనంగా ఎంచుకున్నారు. రాష్ట్రధర్మ అనే మాసపత్రికను, పాంచజన్య'వారపత్రికను,స్వదేశీ'మరియు ప్రతాప్ వంటి దినపత్రికలను ప్రారంభించడం లో, నడపడంలో కీలక పాత్ర పోషించారు. సమాజంలో చైత న్యం నింపడానికి, భారతీయ సంస్కృతి-సనాతన విలువ లను ప్రచారం చేయడానికి ఆయన కలం పట్టారు.?ఏకా త్మ మానవతావాదం దీన్ దాయ ల్ ఉపాధ్యాయ అందించిన అతిపెద్ద సిద్ధాంతపరమైన కానుక ఏకాత్మ మానవతా వా దంపాశ్చాత్య దేశాల నుండి దిగుమతి చేసుకున్న పెట్టుబడి దారీ విధానం గానీ, సామ్య వా దం గానీ భారతీయ సమాజా నికి సంపూర్ణ పరిష్కారంచూప లేవని ఆయన నమ్మారు.వ్యక్తి, సమాజం, ప్రకృతి మరియు సృష్టిల మధ్య సామరస్యాన్ని సాధిం చడమే ఏకాత్మ మానవ తావాదం. మానవుని భౌతిక, మానసిక, మేధోమ య, ఆధ్యా త్మిక అవసరాలన్నీ సమ గ్రంగా తీరినప్పుడే నిజమైన అభివృ ద్ధి సాధ్యమవుతుందని ఈ సిద్ధాంతం చెబుతుంది.?అంత్యో దయఅనగా సమాజంలో అ త్యంత చివరి వరుస లో, అ త్యంత పేదరికంలో ఉన్న వ్య క్తికి సంక్షేమ ఫలాలు అంద డమే నిజమైన అభివృద్ధి అని ఆయన చాటిచెప్పారు. నేటికీ ప్రభుత్వం అమలు చేసే అనేక సంక్షేమ పథకాలకు, పేదరిక నిర్మూలనా కార్యక్రమాలకు ఆయన ప్రతిపాదించినఅంత్యో దయ' భావజాలమే మూలస్తం భంగా నిలుస్తోంది.1951లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ్ వ్యవస్థా పించినప్పుడు, దీన్ దాయల్ గారు అందులో చేరి ఆ పార్టీ ప్రధానకార్యదర్శిగాబాధ్యతలు చేపట్టారు.సుదీర్ఘకాలంజనసం ఘ్ నిర్మాణంలో, విస్తరణలో రాత్రింబవళ్ళు శ్రమించారు. 1967లో ఆయన భారతీయ జనసంఘ్ అధ్యక్షుడిగా ఎన్ని కయ్యారు. ఆయన నాయక త్వంలో పార్టీ దేశవ్యాప్తంగా బలమైన సిద్ధాంత పునాదు లను నిర్మించుకుంది.1968 ఫిబ్రవరి 11న రైలు ప్రయాణం లో అనుమానాస్పద స్థితిలో ఆయన మరణించడం దేశా ని కి తీరని లోటు. ఆయన జన్మ దినమైన సెప్టెంబర్ 25ను భా రత ప్రభుత్వం అంత్యోదయ దివస్''గా నిర్వహిస్తోంది. ప్రజా సేవ, నిరాడంబరత, దేశభక్తి, నిస్వార్థ సమర్పణకు నిలువె త్తు రూపంగా నిలిచిన పండిట్ దీన్ దాయల్ ఉపాధ్యాయ ఆ లోచనలు మరియు ఆదర్శాలు నేటి తరానికినిరంతరంమార్గద ర్శకంగా నిలుస్తాయి.

# మోతినగర్ డొంకేశ్వర్ గ్రామాల్లో ఎంజాయ్మెంట్ రీసర్వే పనులను పరిశీలించిన

**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**బీరుపూర్, సెప్టెంబర్ 24 సెప్టెంబర్ (తెలంగాణ పత్రిక):**





జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం మోతినగర్ డొంకేశ్వర్ గ్రామాల్లో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే ఎంజాయ్ మెంట్ రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రీసర్వే ప్రక్రియను ప్రణాళికా బద్ధంగా పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటి వరకు ఎంత విస్తీర్ణంలో రీసర్వే పూర్తయింది. ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో భూమి విస్తీర్ణం ఎంత ఉందని ఆరా తీశారు. సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండ ఖచ్చితత్వంతో రీసర్వే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూముల రీసర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు చెప్పారు. సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని పేర్కొన్నారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ పారదర్శకంగా రీసర్వే ప్రక్రియను నిర్వహించాలని ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మొదట గ్రామ బౌండరీ పై లైసెన్సుడ్ సర్వేయర్లు మండల సర్వేలు కలిసి రీసర్వే చేస్తారని తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీసర్వే నిర్వహిస్తారని తెలిపారు. జగిత్యాల జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీసర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. అనంతరం బీర్పూర్ లోని కేజీబివి పాఠశాలను అకస్మికంగా తనిఖీ చెసి పాఠశాలలోని విద్యార్థులకు వండుతున్న వంటలను కిచెన్ స్టోర్ రూమ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా నాణ్యమైన రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం ఉపాధ్యాయుల భోదన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మధుసూదన్ తహసీల్దార్ సునీత సర్వేయర్ రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత

**పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24.**




పోతంగల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలకు పోతంగల్ లైన్స్ క్లబ్ సభ్యులు సూదాం నవీన్ సౌండ్ సిస్టం ను గురువారం అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల కోరిక మేరకు నవీన్ 20వేల రూపాయల విలువ చేసే సౌండ్ సిస్టంను విద్యార్థులకు అందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూతను అందిం చాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సౌకర్యాలను అందించాలన్న లక్ష్యంతో సౌండ్ సిస్టం ను అందించడం జరిగిందని ఆయన అన్నారు. సౌండ్ సిస్టంను అందించిన నవీన్ను ఉపాధ్యాయులు విద్యా ర్థులు శాలువాతో ఘనంగా సన్మానించి వినాయకుని మెమెంటోను అందజేశారు. లయన్ సభ్యులు రవీం ద్రబాబు 5000 రూపాయల విలువచేసే పెన్సిల్ పెన్నులు ఇతర వస్తువులను విద్యార్థుల అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విమల పోతంగ లైన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మణ్ కార్యదర్శి నాగయ్య కోశాధికారి అనిల్ లయన్ పల్లెంపాటి శ్రీధర్ సితాలే రమేష్ ఉమా పార్వతి బండారి హనుమాన్లు సంతోష్ పటేల్ చిత్తరి శ్రీనివాస్ రత్నాకర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వమానవ శ్రేయస్సుకై, భద్రాద్రి రామన్న - తిరుమల వెంకన్న

**-మహాపాదయాత్ర లో త్రివేణి డైరెక్టర్లు.**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబరు 24**



భక్తి, ఆధ్యాత్మికత, సేవా భావాలను మేళవిస్తూ భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సన్నిధి నుండి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధి వరకు త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్లు నిర్వహిస్తున్న 8వ మహా పాదయాత్ర అత్యంత భక్తిశ్రద్ధలతో 16 వ తారీఖు ప్రారంభం అయ్యింది ప్రతి నాలుగు సంవత్సరాలకి ఒకసారి ఎంతో భక్తి భావంతో చేపడుతున్న ఈ మహా పాదయాత్రకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. సర్వ మానవ హితం, సమాజ శ్రేయస్సు, ప్రజల సుఖసంతోషాలు, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, దేశ,రాష్ట్ర, అభ్యున్నతి కోసం స్వామివార్ల ఆశీస్సులు కోరుతూ ఈ పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వర రావు తెలిపారు. భద్రాద్రి రామన్న సన్నిధి నుంచి ప్రారంభమై, పాల్వంచ, కాకర్ల,మైలవరం,ఇబ్రహీంపట్నం, విజయవాడ, గుంటూరు ల మీదుగా కొనసాగనున్న ఈ ఆధ్యాత్మిక పాదయాత్ర గురువారం చిలకలూరిపేట కి చేరుకుని ,23 రోజుల తరువాత తిరుమల శ్రీవారి సన్నిధికి చేరుకోనుంది. వీరికి సంఘీభావంగా త్రివేణి విద్యాసంస్థలనుండి రోజుకి ఒకరు చొప్పున పాదయాత్రలో పాల్గొంటున్నారు,అదేవిధంగా పాఠశాలల ఐఐటీ సమన్వయకర్త ,ఖమ్మం బ్రాంచ్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, సి ఏ సి నటరాజ్ లు గుంటూరులో పాదయాత్ర బృందాన్ని కలుసుకుని వారితో పాదం కదుపుతూ ముందుకు సాగారు.మార్గమధ్యంలో భక్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు పాదయాత్రికులకు తమ సహకారం, స్వాగతం అందిస్తూ ప్రతి పట్టణంలో ఒక్కొక్క మొక్కని నాటుతూ ముందుకు సాగుతోంది ఈ ఆధ్యాత్మిక యాత్ర. "భక్తితో అడుగు... సేవతో నడుగు... సర్వ మానవ హితం కోసం సాగు" అనే సందేశంతో ఈ మహా పాదయాత్ర కొనసాగనుంది. త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్లు మాట్లాడుతూ, భగవంతుని అనుగ్రహంతో ప్రతి నాలుగు సంవత్సరాలకి ఒకసారి చేపడుతున్న ఈ పాదయాత్ర ద్వారా ఆధ్యాత్మిక చైతన్యంతో పాటు మానవతా విలువలు, సేవా భావం, ఐక్యత, సమాజ శ్రేయస్సు వంటి సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం తమ ప్రధాన ఉద్దేశమని డైరెక్టర్లు తెలిపారు. ఈ మహాపాదయాత్ర లో డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వర రావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీ కృష్ణ,సనత్ పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా త్రివేణి విద్యాసంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు శ్రేయోభిలాషులు పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# ఓటు హక్కు కోల్పోకుండా చూడాలి



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24:**

సర్ ప్రక్రియలో ఎలాంటి గందరగోళానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ కోరారు. ఈ మేరకు సీపీఐ నాయకులు జోనల్ కమిషనర్ పెంచేస్కుమార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమామహేష్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో సుమారు 2.50 లక్షల మంది ఓటర్లపై సర్ ప్రక్రియ ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడంతో ప్రజల్లో గందరగోళం నెలకొందన్నారు. తమ ఓటు హక్కు కోల్పోతామేమోనని పలువురు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి బీఎల్ఓలకు తగిన సూచనలు ఇవ్వాలని, అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్రావు, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డి జిల్లా శాఖ ఎన్నికలకు 31 నామినేషన్లు



**కామారెడ్డి, సెప్టెంబర్ 24, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డి జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం కలెక్టరేట్లో నిర్వహించారు. మొత్తం 15 మేనేజింగ్ కమిటీ సభ్యుల పదవులకు 31 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 25న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నామినేషన్ల పరిశీలన నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే సెప్టెంబర్ 26న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# సింగరేణి అంశాలపై బీఆర్ఎస్ నిరసన




**తెలంగాణ పత్రిక, హైదరాబాద్, సెప్టెంబర్ 24:**

సింగరేణి బొగ్గు ఉత్పత్తి, నిల్వలు, విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన అంశాలపై వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు గురువారం లక్డీకాపుల్లోని సింగరేణి ప్రధాన కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం కార్యాలయాన్ని సందర్శించి అధికారులను వివరాలు కోరింది. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి టీ. జీవన్రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, దాసోజు శ్రవణ్కుమార్, మాజీ ఎమ్మెల్యే దివాకర్రావు, టీజీబీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, నిల్వలు, విద్యుత్ ఉత్పత్తి పరిస్థితిపై వివరాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విద్యుత్ రంగంలో సమస్యలు తలెత్తాయని వారు ఆరోపించారు. సింగరేణి, విద్యుత్ ఉత్పత్తి సంస్థల మధ్య ఆర్థిక లావాదేవీలు, బొగ్గు సరఫరా తదితర అంశాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు సింగరేణి అధికారులు, సంస్థకు సంబంధించిన అంశాలపై సమాచారం అందించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఆటలే ఆసరాగా లక్ష్యాన్ని సాదించాలి






**-ఆట గెలుపు ఓటమిని నేర్పిస్తుంది**
**-బాలికల అండర్ 14, 17 జిల్లాస్థాయి కబడ్డీ క్రీడ పోటీల**
**-క్రీడలు అంటేనే పోటీ తత్వం**
**-తల్లిదండ్రులను, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలి**
**-మెదక్ జిల్లాను టూరిస్ట్ హబ్ గా చేయడమే లక్ష్యం**
**-మెదక్ జిల్లా విద్యాధికారి రాజు**
**-డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు**

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 24 సెప్టెంబర్

ఆట గెలుపు ఓటమిని నేర్పిస్తుందని క్రీడలు అంటేనే పోటీ తత్వం, ఆటలను ఆసరాగా తీసుకొని లక్ష్యం ను తల్లిదండ్రులను ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని డి ఆర్ డి ఏపి డి శ్రీనివాస్ అన్నారు. గురువారం మెదక్ వెస్లీ గ్రౌండ్లో నిర్వహిస్తున్న బాలికల అండర్ 14, 17 జిల్లాస్థాయి కబడ్డీ క్రీడ పోటీలకు మెదక్ జిల్లా విద్యాధికారి రాజు, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క క్రీడాకారుడు మండల స్థాయి నుండి జిల్లా జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు. చాలామంది విద్యార్థులు చదివి బానిస అవుతున్నారని చదువులోతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. పాఠశాలలో ఎక్కువగా విద్యార్థులు ఇష్టపడేవారు వ్యాయామ ఉపాధ్యాయులు అని ఆయన అన్నారు. మెదక్ జిల్లా విద్యాధికారి రాజు మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో వాలీబాల్, ఖోఖో,కబడ్డీ, క్రీడ పోటీలు ఇలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్న ఏస్ జి ఎఫ్ సెక్రటరీ నాగరాజుకు, వ్యాయామ ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. క్రీడల్లో గెలుపొంది జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. వరల్డ్ టూరిజం డే ను ఆదివారం 27వ తేదీన విజయవంతం చేయాలని మెదక్ జిల్లాను టూరిస్ట్ అబ్బుగా చేయడమే లక్ష్యమని ఆయన అన్నారు. వరల్డ్ టూరిజం లేని పురస్కరించుకొని ప్రతి ఒక్క వ్యాయమ ఉపాధ్యాయయులు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ సెక్రటరీ నాగరాజు, డివైఎస్ఓ రమేష్, పేటటిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, టిజిపేట అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, సీనియర్ పిడి మాధవరెడ్డి,శ్రీకాంత్ గౌడ్,రవి,లతీఫా జిల్లాకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## క్రీడలకు పెద్దపీట.. గ్రామీణ ప్రాంతాల నుంచే అంతర్జాతీయ క్రీడాకారులు తయారు కావాలి

**- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**
**-డిండి జెడ్పీహెచ్ఎస్‌లో 70వ ఎస్‌జీఎఫ్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్**

తెలంగాణ పత్రిక డిండి సెప్టెంబర్ 24

విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇచ్చినప్పుడే విద్యార్థుల్లో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పాఠశాల స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. డిండి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రాసా) లో గురువారం నిర్వహించిన 70వ దేవరకొండ నియోజకవర్గ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (వా+ఖీ) టోర్నమెంట్ -- సెలెక్షన్స్ కార్యక్రమానికి ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. అండర్-14, అండర్-17 బాలబాలికల విభాగాల్లో ఈ పోటీలు సెప్టెంబర్ 24, 25 తేదీల్లో నిర్వహిస్తున్నారు.

**జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభం**

ముందుగా ఎమ్మెల్యే బాలు నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొని క్రీడాకారులకు ఉత్సాహం కల్పించారు. అనంతరం పీఈటీలు, ఉపాధ్యాయులతో కలిసి క్రీడా మైదానానికి చేరుకుని రిబ్బన్ కట్ చేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. విద్యార్థులతో మమేకమై క్రీడల ప్రాధాన్యతపై మాట్లాడారు. కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో తదితర క్రీడాంశాల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడా ప్రతిభను వెలికితీయాలి అని సూచించారు విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ దాగి ఉంది. అలాంటి ప్రతిభను పాఠశాల స్థాయి నుంచే గుర్తించి సరైన శిక్షణ అందించాలి" అన్నారు.

**దేవరకొండ ప్రాంతంలో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటుకు కృషి చేస్తా annaru**





నారిమళ్ల ప్రవల్లిక అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణం సాధించడం మన ప్రాంతానికే గర్వకారణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్రంలో క్రీడా మౌలిక వసతులు, శిక్షణ, క్రీడా ప్రతిభను అభివృద్ధి చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం 2025లో ప్రత్యేక క్రీడా పాలసీ తీసుకొచ్చింది. గ్రామ, మండల, నియోజకవర్గ, పార్లమెంట్ స్థాయిల నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోటీలను నిర్వహించి ప్రతిభను గుర్తించే విధానాన్ని ప్రభుత్వం ప్రకటించింది అని అన్నారు దేవరకొండ నియోజకవర్గ ప్రాంతం అంటేనే క్రీడలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ప్రాంతం నుంచి మరింత మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు రావాలి. అందుకు అవసరమైన వసతులు కల్పించేందుకు నా వంతు కృషి చేస్తాను. దేవరకొండ ప్రాంతంలో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయడానికి కృషి చేయడం నా బాధ్యత అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. క్రీడాకారులకు శిక్షణ, మౌలిక వసతులు, కోచ్‌ల సహకారం అందితే గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ప్రతిభావంతులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగగలరని పేర్కొన్నారు. మన డిండి ప్రాంతానికి చెందిన నారిమళ్ల ప్రవల్లిక అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టు తరపున స్వర్ణ పతకం సాధించడం మనందరికీ గర్వకారణం అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. 2026 ఆసియా అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో చైనాలోని ఒర్డోస్‌లో జరిగిన మహిళల 4x400 మీటర్ల రిలేలో నారిమళ్ల ప్రవల్లిక సభ్యురాలిగా ఉన్న భారత జట్టు 3:33.62 నిమిషాల్లో స్వర్ణ పతకం సాధించింది. ప్రవల్లిక నల్లగొండ జిల్లాలోని డిండి మండలానికి చెందిన క్రీడాకారిణిగా, డిండి గురుకుల స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందినట్లు నివేదికలు పేర్కొన్నాయి.

**క్రీడా విశ్వవిద్యాలయం.. స్పోర్ట్స్ అకాడమీలకు ప్రాధాన్యం ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు**

రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కోసం యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ స్పోర్ట్స్ అకాడమీలు, ఆధునిక క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. 2026లో రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ఒలింపిక్స్, కామన్వెల్త్ స్థాయి శిక్షణ అందించేలా క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారికంగా వెల్లడించింది. క్రీడా రంగానికి బడ్జెట్‌ను గత కేటాయింపులతో పోలిస్తే 16 రెట్లు పెంచినట్లు ప్రభుత్వం 2025లో వెల్లడించింది. అలాగే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు, ప్రభుత్వ ఉద్యోగాలు అందిస్తున్నట్లు తెలిపింది. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం విద్యాశాఖ సమీక్షలో స్పష్టం చేసింది. విద్యార్థుల్లో క్రీడా ఆసక్తిని పెంచడంతో పాటు అందుబాటులో ఉన్న క్రీడా మైదానాలు, పరికరాలు, శిక్షణా వసతులను సమర్థంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చదువులోనూ, ఆటల్లోనూ విద్యార్థులు రాణించాలి. ఈరోజు పాఠశాల మైదానంలో ఆడే విద్యార్థుల్లోనే రేపటి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు ఉంటారు. అందుకే ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహం అందేలా కృషి చేస్తాం అని బాలు నాయక్ అన్నారు. కార్యక్రమంలో దొంతినేని వెంకటేశ్వర్ రావు, ముత్యాల శశిధర్ రెడ్డి, నల్లగంతుల రవి, హనుమంతు వెంకటేష్ గౌడ్, మారుపాకుల సురేష్ గౌడ్, కిన్నెర హరికృష్ణ, విద్యాశాఖ అధికారులు, ఎస్‌జీఎఫ్ నిర్వాహకులు, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్కీ కూపన్ డ్రా విజేతలకు అవార్డులు అందజేసిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్

జగిత్యాల, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని వాణినగర్‌లో సనాతన ధర్మ వెల్ఫేర్ సొసైటీ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీకూపన్ డ్రా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరై లక్కీ డ్రా కూపన్ విజేతలకు అవార్డులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో లడ్డూను రూ 71,116/-కు వడ్లకొండ చంద్రకళ మణిదీప్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా లడ్డూ వేలంలో విజేతలుగా నిలిచిన చంద్రకళ మణిదీప్‌ను అభినందించారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ యువత సనాతన ధర్మం ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు. సమాజంలో ఐక్యత సేవా భావాన్ని పెంపొందించే కార్యక్రమాలను నిర్వహించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్



ఎస్ఐ దినేష్ కుమార్ కానిస్టేబుల్ రాజేందర్ సనాతన ధర్మ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మేడిశెట్టి నవీన్ కుమార్ కొప్పుల కృష్ణ మంచాల శ్రవణ్ ఉప్పుగళ్ల విక్రం ఉప్పుగళ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు



జగిత్యాల, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక):

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయకుడికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. జగిత్యాల పట్టణంలోని హౌసింగ్ బోర్డులో శ్రీ సావిత్రిబాయి పూలే పార్కులో జగిత్యాల టైగర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని జగిత్యాల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ గణేష్ పూజలో పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో భార్యాభర్తల మృతి

కామారెడ్డి, సెప్టెంబర్ 24, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఎదురుగా వస్తున్న బైక్ మరో బైక్ను ఢీకొన్న ఘటనలో భార్యాభర్తలు మృతి చెందారు. ఈ ఘటన రామా రెడ్డి మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది.

**రామారెడ్డి మండలం మద్దికుంట..**

స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామానికి చెందిన భార్యాభర్తలు దుంపల బాలమణి(38), దుంపల రాజయ్య(45) కామారెడ్డి నుంచి మద్దికుంటకు వెళ్తున్నారు. రామారెడ్డి మండల కేంద్రంలోని లక్ష్మీనగర్ కాలనీ సమీపంలో రామారెడ్డికి చెందిన రాఘవేంద్ర, నరేందర్ ఇద్దరు ఓ బైకుపై వేగంగా కామారెడ్డి వైపు వస్తున్నారు. మద్దికుంటకు చెందిన భార్యాభర్తలు వస్తున్న బైక్ను బలంగా ఢీకొనడంతో ఇరువురు కింద పడిపోయారు. బాలమణి, రాజయ్యలకు తీవ్ర గాయాలు కాగా వెంటనే స్థానికులు కామారెడ్డి జీజీహెచ్కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ భార్యాభర్తలు మృతి చెందారు. రామారెడ్డికి చెందిన ఇద్దరు యువకులకు సైతం గాయాలు కావడంతో జీజీహెచ్లో చికిత్స కొనసాగుతోంది. మృతిచెందిన భార్యాభర్తల మృతదేహాలను పోస్టుమార్టం కోసం తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గుమ్మడి ఆశ్రమం తనిఖీ

**-అదనపు కలెక్టర్ భుజంగ్ రావు.**



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24.

కోటగిరి మండలంలోని ఏ క్లాస్ క్యాంపులో గల గుమ్మడి ఆశ్రమం అదనపు కలెక్టర్ భుజంగారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆశ్రమంలోని రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ...మీ పాఠశాల పేరు ఎలా వెళ్తారు ఏ పాఠశాలలో చదువుతారు అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. మీ పాఠశాలలో విద్యాభ్యాసం మెరుగవ ఉందా అని విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలిస్తూ విద్యార్థులకు తరగతుల వారిగా ఎంత సంఖ్య ఉందని అడిగారు. సీజనల్ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే ఆశ్రమంలోని సిబ్బందికి తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చెప్పిన వెంటనే ఆసుపత్రి నందు చికిత్స చేయించాలన్నారు. వంటగదిని పరిశీలించారు. ఆయన వెంట చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ సంపూర్ణ మెంబర్ రాజేంద్రప్రసాద్ డాక్టర్ వెంకటేష్ గంగాధర్ శ్రీహరి ఆశ్రమ సిబ్బంది తదితరులు ఉన్నారు



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం

# విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-పోషకాహారానికి పెద్దపీట**
**-జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్**



కామారెడ్డి, సెప్టెంబర్ 24, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
కామారెడ్డి జిల్లాజుక్కల్ నియోజకవర్గం నిజాంసాగర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీకి సంబంధించిన గోదాంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమాల అమలులో భాగంగా ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమాల అమలు తీరు, ఆహార తయారీకి సంబంధించిన ఏర్పాట్లు, విద్యార్థులకు నాణ్యమైన పోషకాహార భోజనం అందించే విధానాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్ నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా పండరి సంబంధిత అధికారులు, సిబ్బంది ఇతర నాయకులు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించేందుకు ప్రభుత్వం భాగస్వామ్యంతో చేపడుతున్న కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## కొండగట్టులో ఘనంగా పవిత్రోత్సవాలు ప్రారంభం

**-మొదటి రోజు యాగశాలలో వేదోక్తంగా పూజలు**





జగిత్యాల, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక):
జగిత్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం అయినా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో పవిత్రోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. పవిత్రోత్సవాలలో భాగంగా మొదటి రోజు ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో యాగశాలలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం యాగశాల ప్రవేశం చతుస్థానార్చన అగ్నిప్రతిష్ఠ మూలమంత్ర హవనాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి సమర్పించనున్న పవిత్రలకు జలాధివాసం కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా చేపట్టారు. తదుపరి పూర్ణాహుతి అవధారణలు మంత్రపుష్పం తీర్థగోష్ఠి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు మంగళవాయిద్యాల నడుమ పవిత్రోత్సవాలు అంగరంగ వైభవంగా సాగాయి. స్వామివారి అనుగ్రహం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు. ఏర్పాట్లను ఆలయ ఈవో అంజన్న రెడ్డి పర్యవేక్షించారు. ముత్యంపేట సర్పంచ్ ధారం అధిరెడ్డి దంపతులు ఆలయ అర్చకులు స్థానాచార్యులు కపిందర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వరదలకు కొట్టుకుపోయిన కల్వర్టు స్థానంలో నూతన కల్వర్టుకు శ్రీకారం!

**-అచ్చంపేట్ ప్రజల సమస్యపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు**
**-భూమి పూజ చేసిన ఎమ్మెల్యే �డ డిసిసిఅధ్యక్షులు ఏలే మల్లికార్జున్**

కామారెడ్డి ,సెప్టెంబర్ 24, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాజుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్ మండలం అచ్చంపేట్ గ్రామం నుంచి మర్పల్లి, హైవే వైపు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు భారీ వరదల కారణంగా కొట్టుకుపోయింది. దీంతో గ్రామ ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు తక్షణమే స్పందించి, నూతన కల్వర్టు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. గురువారం నూతన కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ నిర్వహించారు. పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్ నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా పండరి గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా నూతన కల్వర్టు నిర్మాణానికి చర్యలు చేపట్టడం పట్ల గ్రామ ప్రజలు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కి డిసిసి అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం బారి అవినీతి ఎమ్మెల్యే బిఎల్ఆర్

**-గత బీఆర్ఎస్ పాలనలో వైటిపిఎస్ నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని ఆరోపణ..**
**-భూనిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ**
**-దామరచర్ల మండలం వీర్లపాలెంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ ప్రెస్ మీట్**



మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 24:(తెలంగాణ పత్రిక):-
యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వేదికగా నల్గొండ జిల్లా రాజకీయాలు వేడెక్కాయి. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్‌కు కౌంటర్‌గా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో బినామీ కాంట్రాక్టులు, కమిషన్ల పేరుతో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేటీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారితే. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులకు ఏటీఎంలా మారింది అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బొగ్గు అందుబాటులో లేని ప్రాంతంలో కేవలం కమిషన్ల కోసమే పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారని, దూర ప్రాంతాల నుంచి బొగ్గును తరలించడం వల్ల ప్లాంట్‌పై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఎమ్మెల్యే ఆరోపించారు. అభివృద్ధి పేరుతో పార్టీ ఫిరాయింపులకు పాల్పడి, పవర్ ప్లాంట్ నిర్మాణంలో కమిషన్లు దండుకున్నారని విమర్శించారు. అదే విధంగా పవర్ ప్లాంట్ కోసం భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు అన్యాయం జరిగిందని, స్థానిక భూనిర్వాసితులు ప్రయోజనాలను పక్కనపెట్టి బీఆర్ఎస్ నాయకుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇప్పించుకున్నారని ఆరోపించారు. గతంలో అవినీతికి పాల్పడ్డారని మేము ఆరోపిస్తున్న వ్యక్తులు ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని పవర్ ప్లాంట్ సందర్శనకు వచ్చారు?"లి అని బిఎల్ఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనులను యుద్ధ ప్రాతిపదికన ముందుకు తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నిర్మాణంలో ఉన్న నాలుగు యూనిట్లను పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని త్వరలో ఐదో యూనిట్‌ను కూడా ప్రారంభించే దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. పవర్ ప్లాంట్ కోసం భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు అండగా నిలిచి, వారికి న్యాయం జరిగేలా, అర్హత మేరకు ఉద్యోగాలు లభించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నేను ఎవరికీ భయపడను. ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతాను. గతంలో జరిగిన అవినీతి, అక్రమాలను ప్రజల ముందుకు తీసుకువస్తాం అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గౌరారంలో రసవత్తరంగా అడుగుల భజన పోటీలు

**-హస్నాబాద్, చౌదర్పల్లి టీమ్‌ల మధ్య హోరాహోరీ ప్రదర్శన**





దుద్యాల్ - తెలంగాణ పత్రిక:
మండలంలోని గౌరారం గ్రామంలో వినాయక నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన అడుగుల భజన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో పాటు ఉత్సాహభరితంగా సాగింది. వినాయకుడి నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అడుగుల భజనలో హస్నాబాద్ టీమ్, చౌదర్పల్లి టీమ్ సభ్యులు పాల్గొని తమదైన శైలిలో భజనలు, అడుగుల ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జన కార్యక్రమంలో భాగంగా అడుగుల భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. హస్నాబాద్ టీమ్, చౌదర్పల్లి టీమ్‌ల సభ్యులు సంప్రదాయ పద్ధతిలో అడుగులు వేస్తూ భక్తిగీతాలు ఆలపించడంతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. ఇరువర్గాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొనడంతో అడుగుల భజన రసవత్తరంగా సాగింది. భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో కార్యక్రమాన్ని తిలకించారు. భజన బృందాల ప్రదర్శనకు అనుగుణంగా యువత, పెద్దలు ఉత్సాహంగా స్పందించారు. ఒక బృందం తర్వాత మరో బృందం ఆకట్టుకునేలా ప్రదర్శన ఇవ్వడంతో కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. వినాయక నిమజ్జన వేడుకల్లో అడుగుల భజన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. భక్తులు గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా నిర్వహించిన అడుగుల భజనలో పాల్గొన్న బృందాలు తమ ప్రతిభను ప్రదర్శించాయి. హస్నాబాద్ టీమ్, చౌదర్పల్లి టీమ్ సభ్యులు సంప్రదాయ అడుగులతో భజనలు చేస్తూ భక్తులను అలరించారు. ఇరువర్గాల మధ్య సాగిన ప్రదర్శనను గ్రామస్థులు ఆసక్తిగా వీక్షించారు. కార్యక్రమం జరుగుతున్నంతసేపు గౌరారం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. యువతతో పాటు మహిళలు, చిన్నారులు, వృద్ధులు కూడా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా గ్రామస్థులు ఐక్యంగా పాల్గొని వేడుక లను విజయవంతం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక కార్యక్రమాల సమ్మేళనంగా గౌరారంలో జరిగిన వినాయక నిమజ్జనం ప్రత్యేకంగా నిలిచింది.

**హస్నాబాద్, చౌదర్పల్లి టీమ్‌ల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ**

అడుగుల భజన కార్యక్రమంలో హస్నాబాద్, చౌదర్పల్లి టీమ్‌ల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇరువర్గాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొని తమ భజనలతో, సంప్రదాయ అడుగులతో ఆకట్టుకున్నారు. దీంతో గౌరారం గ్రామంలో వినాయక నిమజ్జన వేడుకలు మరింత సందడిగా మారాయి.

# ముదిరాజ్ సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ



**-హలో ముదిరాజ్ చలో సిరిసిల్ల విజయవంతం చేయాలి**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24
ముదిరాజుల హక్కుల కోసం ఈనెల 26న సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే ముదిరాజ్ సింహ గర్జనను విజయవంతం చేయాలని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శాత్ర బోయిన లక్ష్మణ్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్ష హనుమాన్లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి దేవాలయం ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు శాత్ర బోయిన లక్ష్మణ్ అధ్యక్షతన సంఘ సభ్యులు ముదిరాజ్ సింహగర్జన పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముదిరాజ్ హక్కుల కోసం ఈనెల 26న జిల్లాలోని కళాశాల మైదానంలో ఏర్పాటు చేసే ముదిరాజ్ సింహ గర్జన విజయవంతం చేయాలి అని మండల ముదిరాజులను కోరారు. ముదిరాజులను బీసీ డీ నుండి ఏలోకి మార్చాలని 50 సంవత్సరాలు నిండిన ముదిరాజులకు పెన్షన్ అందించాలని ప్రధాన డిమాండ్ తో ఈ సింహ గర్జనను నిర్వహిస్తున్నట్లు జిల్లాలోని అన్ని మండలాల నుండి ముదిరాజ్ లు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేసి ఐకమత్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శివంది దేవేందర్, కార్యదర్శి పెరుమెల్లి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు, మాజీ మండలాధ్యక్షుడు ఓరుగంటి నర్సింలు, యూత్ అధ్యక్షుడు ఈరబోయిన సంజీవ్, మత్స్యశాఖ డైరెక్టర్ గాడిచర్ల శ్రీనివాస్, సంఘ సభ్యులు పిట్ల నరసయ్య నాగరపు దేవేందర్, ధ్యానబోయిన రాజేందర్, అరిగే రమేష్, జజ్జరి రమేష్, గరిగంటి లక్ష్మణ్, పెరమిల్లి లింగం, చిరంజీ శంకర్, రాయలింగు వెంకటయ్య, బోయిని బాలయ్య, జజ్జరి సత్యనారాయణ, రంగు మహేష్ లతోపాటు మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## న్యూస్ రిపోర్ట్స్ ప్రత్యేక శిక్షణ తరగతులు

**-వర్క్ షాప్ ను సద్వినియోగం చేసుకోవాలి : టీయూడబ్ల్యూజే ( ఐజేయూ) కామారెడ్డి**
**-అధ్యక్షులు రజనీకాంత్**

తెలంగాణ పత్రిక బాన్సువాడ సెప్టెంబర్ 24
బాన్సువాడ పట్టణంలో సెప్టెంబర్ 29, 30 తేదీల్లో రెండు రోజులపాటు శిక్షణ తరగతులు ( వర్క్ షాప్) నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రెస్ అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వర్ , రెహమాన్ , టి యు డబ్ల్యు జే ఐ జేయు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రజనీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా రెండు రోజుల శిక్షణ తరగతులకు అనువైన భవనాలను జర్నలిస్టులతో కలిసి పరిశీలించారు. తెలంగాణ మీడియా అకాడమీ, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన కొనసాగనున్న వర్క్ షాప్ కు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్, ఆర్ టి ఐ చట్టం పై క్లాసులు, తదితర జర్నలిస్టులకు ఉపయోగకరమైన విషయాలపై వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ గౌరవ అతిథులుగా హాజరవుతారని వివరించారు. అందరి సహకారంతో, శిక్షణ తరగతులను మంచి వాతావరణంలో విజయవంతం కు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

# అధికారంలో ఉన్నా లేకున్నా చెక్కుచెదరని క్రేజ్.. దట్ ఈజ్ కేటీఆర్!

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్

ఎక్కడికెళ్లినా యువత నీరాజనం.. ఒక్క సెల్ఫీ సార్" అంటూ వేలాది మంది హంగామా! హైదరాబాద్: రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ కొందరు నాయకులు సంపాదించుకునే ప్రజాదరణ, ఇమేజ్ మాత్రం పదవులకు అతీతంగా ఉంటుంది. ఆ వరుసలో అగ్రభాగాన నిలిచే పేరు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్). అధికారంలో ఉన్నా, లేకపోయినా ఆయన క్రేజ్ కొంచెమైనా తగ్గలేదు సరే కదా, రోజురోజుకూ మరింత పెరుగుతోందని క్షేత్రస్థాయి పరిస్థితులు నిరూపిస్తున్నాయి. ఎక్కడికెళ్లినా జనసందోహం.. యువతలో విపరీతమైన ఫాలోయింగ్! తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఎక్కడ అడుగుపెట్టినా కేటీఆర్‌ను చూసేందుకు, ఆయన మాటలు వినేందుకు జనం భారీగా తరలివస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, ఐటీ నిపుణులు,



గ్రామీణ ప్రాంతాల యువతలో కేటీఆర్ పట్ల ఉన్న క్రేజ్ అసాధారణమైనది. సభలు, సమావేశాలు, వ్యక్తిగత పర్యటనలు ఏదైనా సరే.. ఆయన కనిపిస్తే చాలు "ఒక్క సెల్ఫీ సార్" అంటూ వేలాది మంది యువత పోటీపడుతున్నారు. వారి అభ్యర్థనలను చిరునవ్వుతో స్వీకరిస్తూ, అందరినీ పలకరిస్తూ కేటీఆర్ చూపుతున్న ఆప్యాయత ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటోంది. అభివృద్ధి మార్క్.. విజనరీ లీడర్! ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా తెలంగాణను విశ్వవేదికపై నిలబెట్టడంలో కేటీఆర్ వహించిన పాత్ర అపూర్వం. హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ ఐటీ హబ్‌గా తీర్చిదిద్దడం, వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడంలో ఆయన చూపిన విజన్ నేటికీ యువత గుండెల్లో పదిలంగా ఉంది. పదవిలో లేకపోయినా అదే చరిష్మా, విజనరీ ఆలోచనలతో ముందుకు సాగుతున్న కేటీఆర్ వైఖరి నేటి తరం నాయకులకు ఆదర్శంగా నిలుస్తోంది. తగ్గని అభిమానం.. పెరిగిన ఆదరణ! సమకాలీన రాజకీయంలో తనదైన ప్రసంగ శైలి, సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే తత్వం, ప్రజలతో నేరుగా మమేకమయ్యే తీరు కేటీఆర్‌ను ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. అధికారం మారినా ప్రజాదరణ మారదని, నాయకత్వ పటిమకు పదవులతో సంబంధం లేదని కేటీఆర్‌కు వస్తున్న ఈ ఆదరణే నిదర్శనం. మాజీ మంత్రిగా ఉన్నప్పటికీ, ఆయన చుట్టూ ముసురుతున్న అభిమానుల సముద్రం "దట్ ఈజ్ కేటీఆర్" అని సగర్వంగా చాటిచెబుతోంది.

# సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ భారీ బహిరంగ సభ..

## రేవంత్ రెడ్డి రాకతో నేతన్నల అడ్డాలో పెరిగిన రాజకీయ వేడి

తెలంగాణ పత్రిక సిరిసిల్ల టౌన్

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ నెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన ఖరారు కావడంతో జిల్లా రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. 'సిరిసిల్ల గడ్డ.. సిరిలొలికే నేతన్నల అడ్డా'లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు కాంగ్రెస్ నాయకులు సమాయత్తమవుతున్నారు. ఈ పర్యటనను అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా భావిస్తూ సభను దిగ్విజయం చేసేందుకు ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి.

ఈ క్రమంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతేతో కలిసి సభా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

**అధికారులకు విప్, ముఖ్య నాయకుల దిశానిర్దేశం:**

సభా ప్రాంగణంలో వేదిక నిర్మాణం, సభకు వచ్చే సదుపాయాలు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులతో లోతుగా చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు.

**పటిష్ట భద్రతా చర్యలు:**

సభకు భారీగా జనసందోహం తరలివచ్చే అవకాశం ఉన్నందున భద్రతా చర్యలపై



ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ మహేష్ బి. గీతేతో విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చర్చించారు. సభను విజయవంతంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ నాయకులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

**నేతన్నల గడ్డపై అభివృద్ధి పండుగ:**

నేత పరిశ్రమకు, కష్టపడే చేనేత కార్మికులకు చిరునామాగా నిలిచే సిరిసిల్ల ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చేనేత రంగానికి, సిరిసిల్ల సమగ్ర అభివృద్ధికి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ఈ వేదిక ద్వారా వివరించనున్నారు. ఈ బహిరంగ సభకు సిరిసిల్ల పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి నేతన్నలు, రైతులు, గ్రామీణ ప్రజలు భారీగా తరలివచ్చేలా కాంగ్రెస్ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు.

# సిరిసిల్ల సుభాష్‌నగర్‌లో అద్భుతం.. విఘ్నేశ్వరునికి 251 రకాల వంటకాలు నైవేద్యం

తెలంగాణ పత్రిక సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల భక్తిశ్రద్ధలు, సంప్రదాయాల కలబోతగా సాగే వినాయక చవితి వేడుకల్లో రాజన్న సిరిసిల్ల పట్టణంలోని సుభాష్‌నగర్ శ్రీ విఘ్నేశ్వర సంఘం ఆధ్వర్యంలో మహిళలు మరోసారి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రతి ఏటా విభిన్న రీతిలో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించే ఈ కాలనీ మహిళలు, ఈ ఏడాది అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏకంగా 251 రకాల విభిన్న వంటకాలను స్వయంగా తయారు చేసి విఘ్నేశ్వర స్వామికి మహా నైవేద్యంగా సమర్పించారు. లంబోదరుడైన గణనాథునికి ఇష్టమైన నైవేద్యాలను తమ ఇళ్లలోనే స్వయంగా వండి అంకితం చేయాలనే సంకల్పంతో మహిళలంతా ఏకమయ్యారు. ఎంతో ఓపికతో రకరకాల పిండి వంటలు, రుచికరమైన మిఠాయిలు, లడ్డూలు, మోదకాలు, భక్ష్యాలు (బూర్లు), గారెలు, కారాలు ఇలా అచ్చమైన తెలంగాణ వంటక శైలిని ప్రతిబింబించేలా ఈ వ్యంజనాలను సిద్ధం చేశారు. మండపం ముందు అరటి ఆకులలో వరుసగా అమర్చిన ఈ 251 రకాల ప్రసాదాల వరుసలు అక్కడికి వచ్చిన భక్తులను ఎంతగానో కట్టిపడేశాయి. ఈ అద్భుత దృశ్యాన్ని



తిలకించడానికి సిరిసిల్ల పట్టణ నలుమూలల నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని, ఈ వైభవమైన నైవేద్య సమర్పణను కనులారా వీక్షించి పునీతులయ్యారు. 'గణపతి బప్పా మోరియా' అనే నామస్మరణతో సుభాష్‌నగర్ ప్రాంతమంతా మార్మోగింది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులందరికీ మహా ప్రసాద వితరణ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇలాంటి సామూహిక వేడుకలు కాలనీలో ఐక్యతను, ఆధ్యాత్మిక భావాలను, పండుగ వాతావరణాన్ని మరింత ఇనుమడింపజేస్తాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంప్రదాయాలను పరిరక్షిస్తూ మహిళలు చాటిన ఈ భక్తి తత్పరత నేడు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమైంది.



# సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో

## కొనసాగుతున్న గణేష్ ఉత్సవాలు

**-విఘ్నేశుని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



తెలంగాణ పత్రిక సిరిసిల్ల టౌన్

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా సాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా ప్రెస్ క్లబ్ గణనాథుడిని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ కుమార్ ఆధ్వర్యంలో మీడియా ప్రతినిధులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఘనంగా స్వాగతం పలికి, శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ మిత్రులతో ముచ్చటించిన విప్ ఆది శ్రీనివాస్, జర్నలిస్టులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. పండుగలను అందరూ సుఖసంతోషాలతో, ఐక్యతతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ కుమార్, తోటి జర్నలిస్టులు మరియు పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు అందుకున్నారు.

## సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఘనంగా వినాయక దర్శనం.. విఘ్నేశుని ఆశీస్సులు తీసుకున్న జిల్లా ఎస్పీ మహేష్ బిగితే



రాజన్న సిరిసిల్ల తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని గురువారం రాత్రి జిల్లా ఎస్పీ మహేష్ బిగితే సందర్శించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ కుమార్ ఆధ్వర్యంలో మీడియా ప్రతినిధులు జిల్లా ఎస్పీకి ఘనంగా స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, ప్రజల మధ్య ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు తీసుకుంటున్న ముందస్తు చర్యలను ఎస్పీ పరిశీలించారు. పండుగలను ప్రజలంతా సంతోషంగా, ఐక్యతతో జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ కుమార్, తోటి జర్నలిస్టులు మరియు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతి ఆశీస్సులు అందుకున్నారు.

# సిరిసిల్లకు గుడ్ న్యూస్: రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు.!

**-ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన.. భారీ బహిరంగ సభ.**

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు ఆధునిక మౌలిక వసతులు కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ సిరిసిల్లకు మంజూరైనట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.200 కోట్లతో ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ సిరిసిల్లకు మంజూరు కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించనుండగా, అక్కడే భారీ బహిరంగ సభను కూడా నిర్వహించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఈ పాఠశాల మంజూరు కావడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు డిజిటల్ తరగతి గదులు, ఆధునిక సైన్స్ ల్యాబొరేటరీలు, గ్రంథాలయాలు, కంప్యూటర్ సదుపాయాలు, క్రీడా వసతులు వంటి ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని ఆది శ్రీనివాస్ తెలిపారు. విద్యతో పాటు విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలు, క్రీడా ప్రతిభను పెంపొందించేలా విద్యా వాతావరణాన్ని కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించడమే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు సమానమైన విద్యా అవకాశాలు అందించేందుకు ఈ పాఠశాలలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆది శ్రీనివాస్ తెలిపారు. విద్యా రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు విద్యార్థులకు మరింత మెరుగైన అవకాశాలను కల్పిస్తాయని అన్నారు. సిరిసిల్లకు రూ.200 కోట్లతో యంగ్



ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడం పట్ల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డితో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.